నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

బుధవారం అక్టోబర్ 2, 2024

పెద్దలను గౌరవించడం పిల్లలకు అలవాటు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

పెద్దలను గౌరవించడం పిల్లలకు చిన్నతనం నుంచి అలవాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో మంగళవారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ముందుగా వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఈ అవసానదశ తప్పని సరిగా వస్తుందని, సీనియర్ సిటిజన్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో అన్ని అనుభవాలను చవిచూసిన మీ ఆలోచనలు అమూల్యమైనవని, మీలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండవచ్చు, టీచర్లు కూడా ఉండి అంటారు అని, మీ ఆలోచనలు,మీ జీవిత అను భవాలను ఈ తరం పిల్లలకు అవసరం అని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జీ.సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, ప్రస్తుత పరిస్థితుల దశ్య ప్రజావాణిలో వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులు దాదాపుగా వస్తున్నాయని అన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులపై నిర్లక్ష్యం చేసినట్లయితే అందుకు చట్టాలు ఉన్నాయని అవసాన దశలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సురేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఆర్ డిప ఏవో పరమాత్మ , సిడిపిఓ ఎస్ విద్యా మధురిమ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : వయోవృద్ధులకు సహకారం అందించాలని తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళ వారం మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్‌లో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథులుగా ఎంపీడీఓ నల్లా శ్రీవాణి, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్‌రెడ్డి, ఎస్సై రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ పెద్దలు ఇంటికి మామిడి తోరణాలు లాంటి వారని, పెద్దలు ఉన్న ఇల్లు శుభ గహం అని అన్నారు. వయోజనుల పట్ల చట్టపరమైన రక్షణ కల్పిస్తామని భరోసానిచ్చారు. వయోవృద్ధులు ఆత్మ విశ్వాసంతో మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు. సమావేశంలో 80ఏండ్లు దాటిన వయో వృద్ధులు సలేంద్ర భాగయ్య, కేతిరి సమ్మిరెడ్డి, తోట ఆనందం, నాంపల్లి చంద్రయ్య, వనపర్తి కొమురయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కవి ములుక సాంబయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, ముత్యం సాంబయ్య,పత్తి ఆనంతరెడ్డి, సిద్ద కుమారస్వామి, అడుప సత్తయ్య తాళ్లపెల్లి కొమ్మాలు, కోరె కట్టయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

లాంగ్ జంప్‌లో 'అక్షర' ప్రతిభ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అక్షర ఎస్‌జీఎఫ్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో నిర్వహించిన జిల్లాస్థాయి టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతాకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం అక్షరాలను మంగళవారం పాఠశాల ఆవరణంలో అభినందించారు. విద్యార్థిని ప్రోత్సహించి లాంగ్‌జంప్‌లో



ప్రతిభ కనపరిచేలాగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు పి మహేందర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ దామోదర్, ఏ నీలిమ, టి సుధాకర్, కే వినోద, బి రాజు, ఎల్ మహిపాల్, ఆశసుల్తానా, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు 'విద్యోదయ' ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ

స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో విద్యోదయ గురుకుల విద్యాలయ విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కర స్పాండెంట్ చల్లా నాగార్జునరెడ్డి మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14 కబడ్డీ బాలుర విభా గంలో బి. సిద్దు, బి. నిఖిల్, ఎం అఖిల్, బాలికల విభాగంలో



యమునా, దివ్య ప్రతిభ చాటారన్నారు. కబడ్డీ పోటీల్లో పాఠశాల టీం మొదటి బహుమతి గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అండర్- 14 ఖో ఖో బాలికల విభాగంలో హిమబిందు, సరస్వతి, బాలుర విభాగంలో కె. రిత్విక్, ఏ. రాజు, రాహుల్ ప్రతిభ చాటారన్నారు. పాఠశాలలో జరిగిన బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ, క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల డైరెక్టర్ చల్లా పారిజాతం, ప్రిన్సిపాల్ షరీఫ్, పిఈటి వెంకట్, ఉపాధ్యాయులు అభినందించారు.

జాబ్ కార్డులో ఉన్న పనులే చేస్తాం..

ఆశ కార్యకర్తలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలు మంగళవారం వైద్యాధికారికి జాబ్‌కార్డుల ఉన్న పనులనే చేస్తామని వినతిపత్రం అందించారు. అదనంగా చేసే పనులకు ప్రత్యేక పారితోషకం ఇస్తేనే చేస్తామని, లేనిచో చేయలేమని స్పష్టం చేశారు. ఇతర పనుల విషయంలో మమ్మల్ని ఒత్తిడి చేయొద్దని మేడపల్లి వైద్య అధికారి



పిబి ఆచార్యకు వినతిపత్రం అందించారు. ఆశా కార్యకర్తలను ఇతర పనులలో ఒత్తిడి చేయడంతో మానసిక శోభకు గురవుతున్నామని ఆశ కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు కే లలిత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ఏ అనిత, ఆర్ ప్రేమలత, ఎం శ్రీలత, కే జ్యోతి, ఇతర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాల్లో నేడు జరిగే బతుకమ్మ సంబరాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లను పూర్తి చేశారు. చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి, జల్లి, పాపయ్యపేట, పాత మగ్దుంపురం, లింగగిరి, అమీనాబాద్, లింగాపురం, ఖాదర్ పేట, ఎల్లాయగూడెం, భోజేర్వు, తిమ్మరాయిని పహాడ్ తదితర గ్రామాలలోని పోచమ్మ,



శివాలయాల వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లను చేయించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద గ్రామ స్పెషల్ ఆఫీసర్, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని డి.సితండాలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ అమ్మమ్మ మాలోతు ముత్యాలి అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన అలుగునూరి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా మంగళవారం మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం అందించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన ఇల్లందుల అంకూస్ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఉప్పలయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, బైరి వెంకన్న పాల్గొన్నారు.

సీతక్క పర్యటనను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలో పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ఈ నెల 3న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాతోతు శ్రీనివాస్‌నాయక్ మంగళవారం పిలుపునిచ్చారు. మంత్రి సీతక్కతో పాటు వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, మండల ఎస్సీ సెల్ నాయకులు కనకరాజు, కొంకపాక, కల్లెడ, పర్వతగిరి, గోరుగుట్టుతండాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

సమీక్షా సమావేశంలో మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉర్సు రంగలీల మైదానంలో జరుగుతున్న సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రంగలీల మైదానంలో మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, బల్దియా కమిషనర్ అశ్విని వాకాడే తానాజీ, వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు చేసిన పలు ప్రతిపాదనలు మంత్రి అధికారులకు వివరించారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలలో పాల్గొనే ప్రజల సంఖ్య పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వరంగల్ డీసీపీ సలీమా కార్పొరేటర్లు మరుపల్లి రవి, పల్లం పద్మ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్ కోశాధికారి మండ వెంకన్నగౌడ్ ప్రతినిధులు శివమూర్తి, కోటేశ్వర్, రాంప్రసాద్, రంజిత్ గౌడ్, సందీప్, వెంకటేశ్వర్లు,



తదితరులు పాల్గొన్నారు.

సీబీసీ నూతన భవనం ప్రారంభం

మంచి పనులు చేయాలనుకునే వారికి దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం క్రిస్టియన్ కాలనీలోని ఇటీవల నూతనంగా నిర్మించిన సీబీసీ నూతన భవనాన్ని మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో పాటు ఏసుక్రీస్తు ఆశీర్వాదంతో నేను మళ్లీ పరకాల నుండి ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. 2014లో తాను మొదటి సారి చర్చి నిర్మాణానికి రూ. కోటి మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మరో కోటి రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, ఆయుబ్, చిలువేరు శ్రీనివాస్, మీసాల ప్రకాష్, జన్ను వివేక్, పాస్టర్ బాబ్జి, సాల్మన్, రాజ్ కుమార్, కవిరాజ్, భరత్, శ్రీకర్, విశాల్, నవీన్, ప్రభాకర్, శ్యామ్, ఉదయ్, విజయ్ పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన అయ్యప్ప భక్తులు

రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2016, జనవరిలో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ అయ్యప్ప స్వాముల భక్తుల కోసం నాటి కేరళ ప్రభుత్వంతో త్రివేండ్రంలో ఎంఓయు ఒప్పందం చేసుకుందన్నారు. ఆలయం గుండా వెళ్తున్న పంబానది సమీపంలోని నిలక్కాల్ వద్ద భవన నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని అప్పటి తెలంగాణ ప్రభుత్వానికి కేరళ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ భవనంలో భక్తుల వాహనాల పార్కింగ్, క్యాంటీన్, డార్ మోటరీ సౌకర్యాలు, యాత్రికులకు సమాచారాన్ని అందించేందుకు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి ప్రభు త్వంలోని దేవాదాయ శాఖ మంత్రి ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి ముందడుగు పడలేదన్నారు. ఈ విషయంపై దష్టి సాధించి అయ్యప్ప భక్తులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు మహేష్,శివ, లోకేష్, గురుస్వామి, శివ, నరేందర్ పాల్గొన్నారు.

దసరా పండుగకు అదనంగా 850 బస్సులు

ఆర్టీసీలో సురక్షితంగా ప్రయాణించండి

స్పెషల్ బస్సుల్లో 25శాతం ఛార్జీలు అదనం

ఆర్టీసీ ఆర్‌ఎం డి. విజయభాను

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సద్దుల బతుకమ్మ దసరా పండుగలను పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం మంగళవారం నుండి ఆర్టీసి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు వరంగల్ ఆర్టీసి రీజియన్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. మొత్తంగా 850 అదనపు బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈ బస్సు సర్వీసులను ఈ నెల 12వ తేదీ వరకు నడుపనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మహాలక్ష్మీ పథకం దృష్ట్యా ప్రయాణీకుల రద్దీ పెరిగే అవకాశ మున్నందునా ప్రయాణీకులకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. హన్మకొండ నుండి ఉప్పల్, పరకాల, భూపాల పల్లి, కాళేశ్వరం, నర్సంపేట, మహబూబాబాద్, తొర్రూరు, జనగామకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. హన్మకొండ డిపో నుండి 125, జనగామ నుండి 120, వరంగల్ 1 నుండి



125, వరంగల్ 2 డిపో నుండి 125, మహబూబాబాద్ నుండి 47, నర్సంపేట నుండి 119, పరకాల నుండి 93, తొర్రూరు నుండి 48, భూపాలపల్లి నుండి 48 మొత్తం 850 బస్సులను ప్రస్తుతం నడుస్తున్న షెడ్యూల్స్‌కు అదనంగా బస్సు సర్వీసులను నడుపనున్నామన్నారు. ప్రయాణీకులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

హైద్రాబాద్/ఉప్పల్ నుండి హన్మకొండకు తేదీలవారీగా నడిచే సర్వీసులు

అక్టోబర్ 1వ తేదీన 100 బస్సులు, 2వ తేదీన 90, 3వ తేదీన 50, 4వ తేదీన 50, 6వ తేదీన 30, 7వ తేదీన 50, 8వ తేదీన 100, 9వ తేదీన 110, 10వ తేదీన 110, 11వ తేదీన 110 బస్సు సర్వీసులను నడుపనున్నట్లు వివరించారు.

హన్మకొండ నుండి హైద్రాబాద్‌కు నడిచే సర్వీసులు

ఈ నెల 12వ తేదీన 50, 13వ తేదీన 110, 14వ తేదీన 110, 15వ తేదీన 100, 16వ తేదీన 50, 17వ తేదీన 50, 18వ తేదీన 60, 19వ తేదీన 60, 20వ తేదీన 110, 21వ తేదీన 110 సర్వీసులు మొత్తంగా 810 బస్సు సర్వీసులను నడుపనున్నట్లు తెలిపారు.

ఆర్టీసిలో సురక్షిత ప్రయాణం

పండుగల సందర్భంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆర్టీసి ఆర్‌ఎం డి. విజయభాను తెలిపారు. ఆర్టీసి పండుగల సందర్భంగా అదనపు బస్సులతో పాటు స్పెషల్ బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. స్పెషల్ బస్సుల్లో మాత్రమే 25శాతం ఛార్జీలు అదనంగా వుంటాయన్నారు. అప్ వెళ్లినప్పుడు బస్సు ఖాళీగా డౌన్‌కు ప్రయాణీకులు లేకుండా తిరిగి రావడం వల్ల ఈ ఛార్జీలను వసూలు చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణీకులు సహకరించి సుఖప్రదమైన ప్రయాణాన్ని ఆర్టీసి ద్వారా పొందాలన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ- నర్సంపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సి హెచ్ రంగయ్య అన్నారు. లక్నెపెల్లి, రామవరం గ్రామ శాఖా మహాసభలు గ్రామ కార్యదర్శి కత్తి పెద్ద కట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రజల మధ్య కులాలు, మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన



సాగిస్తున్నదని అన్నారు. దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కలరాశి, నియంతత్వ పాలన తీసుక రావడానికి బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో మీనవేశాలు లెక్కిస్తున్నదని, ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్యా సమ్మయ్య, కోరబోయినా కుమారస్వామి, గ్రామ శాఖ కార్యదర్శులు ఎండీ కతెబ్, రాజులపాటి సూరయ్య, మండల కమిటీ సభ్యులు కమతం వెంకటేశ్వర్లు, రెండు గ్రామాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్రంలో రైతులకు న్యాయం జరిగేంతవరకు బీఆర్‌ఎస్ పార్టీ పోరాడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రెండు లక్షల రుణమాఫీ చేయిస్తామని ఉపోద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు.



కొన్ని అమలు చేసిన పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందలేదు అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు ఎందుకని వెయ్యలేదని ప్రజలు తమకు తామే ప్రశ్నించుకుంటున్నారు అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తే కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. 4వ తేదీన పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో, తొర్రూరు పట్టణంలో రైతు రుణమాఫీ సంపూర్ణం కావడానికి చేపట్టనున్న ధర్నాకు ప్రతి ఒక్క కార్యకర్త తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు జిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీం, ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు పరిష్కరించడంలో పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని అన్నారు. గ్రామంలో అనేక వార్డుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని ఆవేదనవ వ్యక్తం చేశారు. దీంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు సోకి వందలాదిమంది మంచం పట్టారని ఆందోళన



వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం విడనాడి గ్రామంలో ఫాగింగ్ చేయాలని కోరారు. గ్రామ పరిసరాలలో గడ్డి మందు పిచికారి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కొన్ని వార్డుల్లో వీధి దీపాలు లేక వీధులన్నీ సిమ్మ చీకట్లు కమ్ముకున్నాయని ఆయన అన్నారు. దసరా పండుగ వస్తున్నందున గ్రామంలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు అమర్చాలని కోరారు. ఎర్రకుంట స్మశాన వాటికకు సంబంధించిన మోటార్ చెడిపోయి 15రోజులైనా ఇంతవరకు రిపేరింగ్ చేయించలేదని, వెంటనే అధికారులు మోటార్ రిపేరు చేయించి నీళు వచ్చేలా చూడాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యుడు సోమ మల్లారెడ్డి, గ్రామ కార్యదర్శి కదారి నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు జిట్టబోయిన రమేష్, శ్రీరామోజు సువర్ణ, తిప్పర్తి సరళ, యానాల ధర్మారెడ్డి, కల్లెం నారాయణ, ఎర్ర లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతిగౌడ్ వినతి

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతిగౌడ్ మంగళవారం వినతి పత్రం అందించారు. అనంతరం ముంజల బిక్షపతిగౌడ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. పట్టణంలో నిరుపేదలు 30ఏండ్లుగా కిరాయి



ఇంటిలో నివసిస్తున్నారని, కనీసం ఇంటి కిరాయి కట్టే పరిస్థితులో లేరని తెలిపారు. గత ప్రభుత్వం ములుగు పట్టణంలో 100 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు.ఈ ప్రభుత్వమైన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పూర్తయిన 35ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఝాన్సీ, మునిసి బేగం, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

1103మంది విద్యార్థులకు జీకే బుక్కులు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

పోటీ పరీక్షల్లో విజయం సాధించే దిశగా విద్యార్థులు పగడ్బందీగా సన్నద్ధం కావాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 1103 జనరల్ నాలెడ్జ్ (జీకే) బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు నేటి నుండి, రెండో తేదీన దసరా సెలవులు ఉన్నందున విద్యార్థులు చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు లోను కాకుండా సెలవుల్లో



జనరల్ నాలెడ్జి పుస్తకాలు చదివి జనరల్ నాలెడ్జిలో తెలివితేటలు పెంచుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలిపారు. సెలవు దినాల్లో చెరువులు కుంటల వద్దకు ఈతకు వెళ్ళరాదని సూచించారు. దసరా సెలవులు ముగిసిన అనంతరం అక్టోబర్ నెల చివర్లో నవంబర్ నెల మొదటి వారంలో ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో జనరల్ నాలెడ్జ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన 30మంది విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ ఉన్నతాధికారుల చేత మూమెంట్, బహుమతులు ప్రదానం చేయునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

అన్ని కులాలకు సమాన హక్కులు

మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

జిల్లాలో మాదిగల మేలుకొలుపు యాత్ర కు ఘన స్వాగతం

నవతెలంగాణ-ములుగు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని, ఎవరి కులం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా దక్కాలని ఉమ్మడి రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మాదిగలను చైతన్య పర్చ డానికి



మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగల మేలుకొలుపు యాత్రను ప్రారంభించామని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం ములుగు జిల్లాలో ప్రవేశించిన మాదిగల మేలుకొలుపు యాత్రకు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అంబాల మురళి ఆధ్వర్యంలో మాదిగలు ఘన స్వాగతం పలికారు. డప్పు దరువులు, కోలాట నత్యాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ గుడి దగ్గర నుండి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పిడమర్తి రవి మాట్లాడారు. 12శాతం రిజర్వేషన్ అనే నిదాన నినాదం ప్రతి పల్లెను తాకిందని, రాష్ట్రంలో ఏ మాదిగ సంఘం అయినా మాదిగలకు 12శాతం రిజర్వేషన్ అనే నినాదాన్ని ఎత్తుకోకపోతే మనుగడ సాగించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ జిల్లాలు యూనిట్ గా తీసుకొని చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మాదిగల పక్షాన వినతి పత్రాన్నిఇవ్వనున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్, యాదవ, ముస్లింలకు ప్రాతినిధ్యం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు, టీఎండి రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి మల్లికార్జున్, ఎంహెచ్‌పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్, మాదిగ యూత్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ విద్యార్థి జేఏసీ కన్వీనర్ మీసాల మహేష్, నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తనిఖీ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య మంగళవారం. ఆకస్మిక తనిఖీ చేశారు. ములుగు, వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రిషిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి వచ్చిన రోగుల సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా అటెండెన్స్, ఓపి స్టాక్ రిజిస్టర్ లను, మెడిసిన్ స్టోర్ రూమ్‌ను పరిశీ



లించారు. తదనంతరం చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని తగిన మందులు ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏంఎల్హెచ్పి డాక్టర్ చందన, ఫార్మసిస్ట్ రాజమణి, స్టాఫ్ నర్స్ మున్నమ్మ లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చల్వాయి 'మోడల్ స్కూల్'

నవ తెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు జిల్లా గిరిజన భవన్‌లో నిర్వహించగా ఈ పోటీలలో పోయెట్రీ రైటింగ్ కాంపిటీషన్లో జిల్లా స్థాయిలో ప్రథమ సిహెచ్ శాలిని (పదో తరగతి), ద్వితీయ పి వైష్ణవి (పదో తరగతి) బహుమతులు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం పిల్లలకు గైడ్ టీచర్‌గా ఉన్న జి కుమార్‌ను, విద్యా



ర్థులను జిల్లా స్థాయిలో అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రిన్సిపాల్ వి రామచందర్‌తో పాటు ఉపాధ్యాయులందరూ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా బహుమతి జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ప్రిన్సిపాల్ వి. రామచంద్ర అన్నారు.

నవతెలంగాణ
2
హనుమకొండ
బుధవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు వివరాలు పక్కాగా సేకరించాలి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- రెండు పడక గదులు పంపిణీ చేయాలి
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి



నవతెలంగాణ-సుబేదారి

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్‌కార్డు,ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, రెండు పడకగదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరిత్తగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిహెచ్ఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కోర్టులో స్వచ్ఛ భారత్

నవతెలంగాణ-నయీంనగర్



వరంగల్ జిల్లా కోర్టులో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి. నిర్మలా గీతాంబ మంగళవారం నిర్వహించారు. కోర్టు ఆవరణలో చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపించాలని, కోర్టు సిబ్బంది ప్రతి ఒక్కరూ చెత్తను కోర్టు ఆవరణలో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని, ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ చురుకైన భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆవరణలో, పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులను నివారించి, ప్రత్యామ్నాయంగా పేపర్ వస్తువులను గానీ, వేరే ఇతర వస్తువులను గానీ ఉపయోగించాలని సూచించారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో న్యాయమూర్తులు మనీషా శ్రావణ్ ఉన్నమ్, యం.సాయికుమార్, చండీశ్వరీ దేవి, శశి , వరంగల్ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

వీధిలైట్లు వెలిగేలా చూడాలని వినతి

నవతెలంగాణ-పరకాల



పట్టణంలో వీధిలైట్లకు అంతరాయం కలగకుండా చూడాలని మంగళవారం సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరసింహకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ప్రధాన వీధులగుండా సెంట్రల్ లైటింగ్ అంతరాయం లేకుండా వీధి దీపాలు వెలిగేలా చూడాలన్నారు. పట్టణంలోని 22 వార్డుల్లో ప్రతివీధి ఉన్న వీధిలైట్లతో పాటు డ్రై సైడ్ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించేలా చొరవచూపి నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా స్థానిక మున్సిపల్ కమిషనర్ పట్టణంలో ప్రతి వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకుల, అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, సాయి తేజ, శివ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్ సాధించిన మోక్షిత్ కుమార్

నవతెలంగాణ-పరకాల



జాతీయస్థాయిలో నీట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్ పొందిన పల్లెర్ల మోక్షిత్ కుమార్ ను మంగళవారం గ్రామస్తులు, తల్లిదండ్రులు పల్లెర్ల విద్యాసాగర్ -గీతారాణి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ సీట్ సాధించిన మోక్షిత్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని నాగారంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ వేలేరు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పూర్తిచేసి నీట్‌ప్రవేశ ఫలితాల్లో రామగుండం సింగరేణి మెడికల్ కళాశాలలో సీటు వచ్చిందని తెలుపుతూ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా వైద్య విద్యనభ్యసించి నిరుపేదలకు సేవ చేస్తానని అన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : డీఈఈ

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా మిషన్ భగీరథ పనిచేస్తుందని మిషన్ భగీరథ డిఈఈ శ్రీనివాస్ మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ధర్మసాగర్, వేలేరు మండలం మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ వారిచే గ్రామమంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒకరికి మ చినీటి సరఫరా చేసేందుకు రిజర్వాయర్ల ద్వారా మిషన్ భగీరథ కల్తీ లేని మంచినీటి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందన్నారు. మిషన్ భగీరథ నీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్యాల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ ఫేస్ త్రీ ఫేస్ మోటార్లు,ప్యానెల్ బోర్డ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ నుండి డిఈఈ రవీందర్, ఏఈఈ ఇంట్ర చంద్రునాయక్, ఏఈఈ గ్రిడ్ ఎస్.సుధ, ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ కె.అనిల్‌కుమార్, ధర్మసాగర్, ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, ఎంపిఓలు సయ్యద్ అఫ్జల్, జి.విమలలు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ మంగళవారం స్థానిక తహశీల్దార్ సదానందంను కోరారు. ధర్మసాగర్ గ్రామ పంచాయతీ శివారులోని దేవునూర్ రోడ్డు రోడ్డుకు వెళ్లే నల్ల కట్ట (పైపులైన్) సమీపంలో 427/1 0-12, 428/2 లో 0-01, 429లో 2-15, 445లో 0-24 పై సర్వే నంబర్లలో గల మొత్తం భూమి 3 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిలో కొందరు కొంత భాగం కబ్జా చేసి పట్టా చేసుకున్నారని దీనిని మరికొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని వెంటనే వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనికోరారు. వెంటనే స్పందించిన తహశీల్దారు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి దగ్గరికి వచ్చి పరిశీలించారు. త్వరలోనే సర్వేయర్‌తో కొలిపించి నిజానిజాలు నిర్ధారిస్తామన్నారు.

ప్రభుత్వ భూములు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మండల రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రభుత్వ భూ మిలను కబాకు గురికాకుండా దళారుల దోపిడికి గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల నాయకుడు పుట్ట ప్రశాంత్, స్థానిక రైతులు పుట్ట చిన్నవెంకటయ్య, గంగారపు సురేష్, పుట్ట బిక్షపతి, పుట్ట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి : తహశీల్దార్

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఆహారభద్రత కార్డుదారులకు అందజేసే రేషన్‌బియ్యాన్ని బ్లాక్‌మార్కెట్‌కు తరలించకుండా సక్రమంగా వినియోగదారులకు అందించాలని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రేషన్ డీలర్లతో సమావేశాన్ని తహశీల్దార్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రతీనెల1 నుండి15 వరకు ప్రతి డీలర్ ఉదయం, సాయంత్రంవేళల్లో షాపు తెరిచి కార్డుదారులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ నెలలో సద్దుల బతుకమ్మ, దసరా పండగలు ఉన్నందున, డీలర్లు ఎక్కడికి వెళ్లినా రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పర్మిషన్ తీసుకొని వెళ్లాలని అన్నారు. కార్డుదారుల వద్ద నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయవద్దని, రేషన్ షాపుల తనిఖీలలో వెలుగు చూస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు విక్రయించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్ఐ శరత్ కుమార్, ఏఆర్ఐ రమేష్, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు సామల మల్లయ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు అందుబాటులోకి డే కేర్ సెంటర్

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

వయోవృద్ధుల సంక్షేమంలో భాగంగా డే కేర్‌సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళ వారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధుల కోసం హనుమకొండలోని జిల్లా పరిషత్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్‌సెంటర్ భవనాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వయో వృద్ధుల డే కేర్ సెంటర్‌లోని ఫిజియోథెరపీ యూనిట్ తోపాటు వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జెడ్పీహాలులో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతిని వెలిగించి ప్రారంభించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధులకు అందుబాటులోకి 20రోజుల్లో డేకేర్ సెంటర్ ఏర్పాటు కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. డే కేర్ సెంటర్‌లో వయోవృద్ధులకు ఫిజియోథెరపీ సేవలు, లైబ్రరీ, ఆట వస్తువులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. డే కేర్ సెంటర్ ను వయో వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రిబ్యునల్ల ద్వారా కేసుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వయోవృద్ధులకు సంబంధించిన కేసులను పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి రాజమణి మాట్లాడుతూ హనుమకొండ, పరకాల డివిజన్ల పరిధిలో నిరాధారణకు గురైన వృద్ధుల ఫిర్యాదుల పరిష్కారం కోసం రెండు ట్రిబ్యునళ్లు పనిచేస్తున్నాయని తెలిపారు. వయోవృద్ధులకు గుర్తింపు కార్డులను అందజేసినట్లు పేర్కొన్నారు. వారి అవసరాల కోసం చేయూత అంబులెన్స్‌ను అందుబాటులో ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు దామెర నర్సయ్య మాట్లాడుతూ వయోవృద్ధులకు డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో వయోవృద్ధులకు ప్రత్యేక ఓపీ సదుపాయాన్ని కొనసాగించాలని కోరారు.

జడ్పీ సీఈవో విద్యాలత మాట్లాడుతూ పెద్దల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవ మర్యాదలు పాటించాలన్నారు. వయోవద్దుల సంక్షేమంలో భాగంగా కొద్ది రోజుల్లోనే డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రారంభమయ్యే విధంగా కలెక్టర్ కృషిచేశారని, అందుకు కలెక్టర్ కు కతజ్ఞతలు తెలిపారు. వయోవృద్ధులను కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితారెడ్డి, జిల్లా వై ద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, తేరాల యుగేందర్, విశ్రాంత ప్రొఫెసర్ విజయలక్ష్మి, డాక్టర్ చంద్రమౌళి,రాజేందర్, వాసుదేవాచారి, డాక్టర్ చంద్రమౌళి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి, సిడిపిఓ విశ్వజ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ, గూండా అంటే మొదట వినిపించే పేరు వినయ్‌భాస్కర్

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రౌడీగూండా అంటే మొదట వినిపించే పేరు వినయ్‌భాస్కర్ అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చూస్తే విజయ్‌భాస్కర్ నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చు అని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కలలు కన్న చరిత్ర వినయ్ భాస్కర్‌దని పదినెలల్లో పడిలేచిన కెరటంలా అభివృద్ధి చేసిన చరిత్ర తనది అన్నారు. చేద్దాం చూద్దాం అంటూ పదేళ్లకాలం వెళ్లదీశావు కానీ పది నెలల్లోనే నగర ప్రజల అభీష్టం మేరకు కాలోజీ కళాక్షేత్రం, నయీంనగర్ బిడ్జి పూర్తిచేసిన చరిత్ర తనది అని అన్నారు. ఆయన అనుచరులు ఇన్ని రోజులుగా ప్రజల భూములను కబ్జా చేస్తూ రౌడీయిజం కొనసాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని సమయం వచ్చినప్పుడు అవన్నీ బయటపెడతానని అన్నారు. తనను వినయ్‌భాస్కర్ ఏదో చేస్తాననడం విడ్డూరంగా ఉంది అన్నారు. తను ఫోను తెరిస్తే వినయ్ భాస్కర్‌ను ఛీ కొట్టి తన పార్టీ తనను సస్పెండ్ చేస్తుందని అన్నారు. తన జీవితం తెరిచిన పుస్తకం అని తన జీవితంలో జరిగిన అన్ని విషయాలు వరంగల్ పశ్చిమ ప్రజలకు తెలుసునని సువ్వుకొత్తగా చెప్పేది ఏమీ లేదని వినయ్ భాస్కర్ ను ఉదేశించి అన్నారు. బీసీ ఐక్యత అంటునే నీ చుట్టూ ఒక్కరన్న బీసీలను ఎదగనిచ్చావ పుప్పాల ప్రభాకర్, సాంబయ్యలను ఎంత అణగదొక్కినవో మాకు తెలియదా అన్నారు. మరి బీసీ బిడ్డ ఆయిన తోట పవన్‌ను మృత్యువు అంచుల వరకు వెళ్లే విధంగా ఎందుకు కొట్టించావు అని ప్రశ్నించారు. తను రెడ్డి అయిన తన చుట్టూ మొత్తం బీసీలే ఉంటారని అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినా అక్కడ 10 ఏళ్ల తెలంగాణ ఉత్సవాలకు తనకు ఆహ్వానం వస్తే కుటుంబంతో పోయిన మాట వాస్తవమే ఆస్ట్రేలియా పర్యటనకు తనను ఆహ్వానించింది మీ కవితక్క మాజీ శిష్యుడు, నీ బాధితుడు కొరబోయిన విజయ్ అన్నారు. అక్కడ నీ గురించి, నీ పార్టీ గురించి బాధితులు అంటున్న మాటలకు నువ్వు చచ్చిపోతావ్ అన్నారు. తీరుమార్చుకో, కబ్జాలు చేసిన భూములను తిరిగి ఇచ్చేయి, నీ వ్యక్తిగత జీవితంమీద దెబ్బకొట్టొద్దు అని చూస్తున్న వినయ్ నాఫోన్ తెరిస్తే నీ బ్రతుకు శంకరగిరి మాన్యాలే గుర్తుపెట్టుకో సహనాన్ని పరీక్షించ వద్దని తను నోరు విప్పితే నీ పార్టీనే నిన్ను సస్పెండ్ చేస్తుంది గుర్తుంచుకోని హెచ్చరించారు.



పెద్దమ్మ గడ్డ దళితులపై మీ హయంలోనే నాన్ బెలెబుల్ కేసులు పెట్టించిన చరిత్ర దళితుల భూములను కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయించిన చరిత్ర తనది అన్నారు. కాళోజీ కళాక్షేత్రం పనులు 25శాతం మీరు చేస్తే 75శాతం పనులను పూర్తి చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణం నువ్వు కలగని ఉండొచ్చు కానీ కష్టపడి నిధులు తెచ్చి పూర్తి చేయించింది మాత్రం మేమే అన్నారు. ఇప్పటికైనా వినయ్ అండ్ కో వారు పద్ధతి మార్చుకొని ప్రజలను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయ శ్రీ రజాలి, మామిండ్లరాజు, సయ్యద్ రజాలి,పోతుల శ్రీమాన్, మొహమ్మద్ అంకుష్, రహీమున్నీసాబేగం, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, బొమ్మతి విక్రం, లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకటరాజ్‌కుమర్, నాయకులు రాంప్రసాద్, నల్ల సత్యనారాయణ తౌటం రవీందర్, బంక సంపత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల చట్టాల అమలుకు అన్నిశాఖలు సిద్ధం : ఆర్‌డీఓ



నవతెలంగాణ-పరకాల

వయోవృద్ధుల సంక్షేమం కొరకు చట్టాలను అన్ని ప్రభుత్వ శాఖలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న రిటైర్మెంట్ ఎంప్లాయ్ భవనసముదాయంలో వయోవద్దుల సంక్షేమ అవగాహన కార్యక్రమాన్ని వయోవద్దుల సంక్షేమ సంఘం నాయకులు రేపాల నరసింహారాములు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఆర్డీవో డాక్టర్ కే నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవద్దులు వారి వారసులు కుటుంబ సభ్యుల ద్వారా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రుల వయోవద్దుల సంక్షేమ చట్టం 2007 తీసుకువచ్చిందని ఆ చట్టాన్ని వయోవద్దులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మార్పుల దృష్ట్యా వృద్ధులైన తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్‌స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో చట్టాన్ని అమలుపరుస్తున్నాయని అన్నారు. డివిజినల్ స్థాయిలో ట్రిబ్యునల్ చట్టం ఉంటుందని తద్వారా పోలీస్ అధికారుల సమన్వయంతో డివిజనల్ అధికారి స్థాయిలో సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని అందుకు వద్దులు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో సమస్య పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.

తల్లిదండ్రుల ఆస్తులను గిఫ్ట్ రిజిస్ట్రేషన్, వీలునామా రద్దుచేసే అవకాశం ఉంటుందన్నారు. వయోవృద్ధుల సంక్షేమం నాయకులు పలు విన్నపాలను తెలుపుతూ ఆరోగ్యశాఖలో సంరక్షణ చట్టాన్ని అమలు పరచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పేషెంట్లకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ,మున్సిపాలిటీ పాలక మండలి వద్దులకు విశ్రాంతి గదులు సమకూర్చాలని, ఆర్టీసీ బస్సుల్లో వద్దులకు ప్రత్యేక సీట్ల సంఖ్య పెంచాలని, పోలీస్ స్టేషన్‌కు వస్తే వయోవద్దులకు వారి సమస్య పరిష్కారానికి పాటుపడాలని తెలిపారు. అనంతరం వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి, సమ్మయ్య, సిరికొండ శ్రీనివాసచారి కైలాసం, సుధాకర్ ,వైకుంఠము, జంగా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ,సిడిపిఓస్వాతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌతమ్ చౌహన్, డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దర్గా ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం)కాజీపేట మండల ఇన్చార్జి కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట మండలంలోని దర్గా శాఖ మహాసభ కనకదుర్గ కమ్యూనిటీ హాల్లో మంగళవారం పార్టీ మండల కమిటీ సభ్యులు పోతర బోయిన సర్వయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సాంబయ్య మాట్లాడుతూ దర్గా ప్రాంతంలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. దర్గా నుండి బట్టుపల్లి వైపుకు వెళ్లే రైల్వేబ్రిడ్జిని ప్రారంభించి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ అది పూర్తి కావడం లేదని ట్రైన్లు వచ్చినప్పుడు గేటు పడడం వలన అత్యవసర పనిమీద, హాస్పిటల్, స్కూల్స్, నిత్యవసరాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలన్నారు.

అండర్ బ్రిడ్జిని కూడా నిర్మించి ప్రజలకు మరింత సౌకర్యం కల్పించాలని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం అధిక ఆదాయం కలిగిన రైల్వే శాఖ ద్వారా వెంటనే ప్రారంభించాలని, విషజ్వరాలను అరికట్టేందుకు దోమల మందు, బ్లీచింగ్ వంటి పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. మున్సిపల్ నీరు శుద్ధి చేసిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని, కలుషిత నీరు తాగడం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, దర్గా బంధం చెరువు ప్రాంతంలో ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించి, నీటి సౌకర్యం కల్పించాలని, కాల్చుదానికి ఎలక్ట్రిక్ సౌకర్యం కల్పించాలని లేనిచో రాబోవు కాలంలో ఈ ప్రాంత ప్రజలందరిని సమీకరించి సమస్యల సాధన కొరకు ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

దర్గా శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా తొట్టె మల్లేశం, సహాయ కార్యదర్శిగా పోతరబోయిన సర్వయ, కమిటీ సభ్యులుగా గద్దల భద్రయ్య, ఎం.బాబు, వెంకటేష్, తోకల కుమారస్వామి, బి శ్రీను, విజయ్, తాళ్ల శ్రీను, గంగారపు బాలరాజు, తాళ్ల వేణు, గద్దల దేవయ్య, లెంకలపల్లి లక్ష్మయ్య, వీరస్వామి, దండు మొగిలి 15 మందితో శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-నయీంనగర్



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవాలను అన్ని మండల డివిజన్ గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కార్యాలయం రాంనగర్‌లో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఏర్పడిన సంఘం ఇప్పటికీ 26 ఏళ్లుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులసాధనకు నిరంతరం ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకై పోరాడుతుందన్నారు. దళిత బడుగు పీడిత వర్గాల ఐక్యతకై పనిచేస్తూ కులాంతర వివాహాల ప్రోత్సహిస్తూ, కులవివక్ష, కుల వ్యవస్థను నిర్మూలించాలని, ఏ కులంలోపుట్టిన వారైనా సంఘంలో పనిచేయవచ్చునన్నారు. ఏ రాజకీయపార్టీకి చెందిన వారైనా సంఘం ఆశయ సాధనకై కుల వివక్షను నిర్మూలించేందుకు కలిసి పనిచేయడానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు. దళితులందరికీ ఉపాధి, ఉద్యోగం, సంక్షేమ పథకాల అమలుకై, దళిత ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారానికి అన్ని కులసంఘాలను కలుపుకొని సంఘం ముందుకు సాగుతుందన్నారు. సంఘం లక్ష్య సాధన కోసం ప్రతి గ్రామాన, ప్రతి మం డల కేంద్రంలో, జిల్లా కేంద్రాల్లో అక్టోబర్ 2 నుండి మొదలుకొని 5వరకు వరకు చేపట్టే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో ఉపాధిహామీ పనులు ఎంపిక చేయాలి

- పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

నవతెలంగాణ-పరకాల



గ్రామసభల ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను గ్రామ సభల ద్వారా తీర్మానం చేసి అమలు చేయాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ 2025 -26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 2,74,418 దినాలకు సరిపడు పనులను గుర్తించి కూలీల ఖర్చు కింద రూ.8,33,80,000లు బడ్జెట్ అంచనా వేయాలని తెలిపారు. ఈనెల 2 న, మండలంలోని అన్ని గ్రామాల్లో లేబర్ కొరకు ప్రణాళిక విధానాన్ని గ్రామ సభలో నిర్వహించి ఏయే పనులను చేపట్టాలని ఉపాధి హామీ పథకం ద్వారా తీర్మానం చేయాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో అధికారులు, సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించరాదని, ఉపాధిహామీ కార్మికులకు పనులపై అవగాహన కల్పించి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్, ఏపీఓ ఇందిరా, టెక్నికల్ ఫీల్డ్‌అసిస్టెంట్ సుమలత, పంచాయతీ కార్యద ర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఫైనాన్స్ కన్సల్టెంట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఫైనాన్స్ విభాగం కన్సల్టెంట్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఆసక్తి గల ట్రెజరీ, అకౌంట్ శాఖలలో ఏటిఓ, ఏఏఓగా పనిచేసి రిటైర్డ్ అయిన అభ్యర్థులు అక్టోబర్ 8లోగా హనుమకొండ లోని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో వారి బయోడేటా అందచేయగలరని కోరారు. అనుభవం, ప్రతిభ ప్రాతిపాదికగా ఎంపిక నిర్వహించబడుతుందని ఎంపికైన వారు కాంట్రాక్టు పద్ధతిపై 12 నెలల పాటు నియమించబడతారని, వారికి ప్రతినెల 26 వేల రూపాయలు రెమ్యునరేషన్ చెల్లించబడుతుందని తెలిపారు.

ఎస్సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదుకు నూతన విధి విధానాలు ఖరారు

నవతెలంగాణ-సుబేదారి



ఎస్సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదుకు నూతన విధి విధానాలు ఖరారు అయ్యాయని హనుమకొండ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఎ.శ్రీలత తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థుల పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల నమోదుకు సంబంధించి నూతన విధివిధానాలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇ-పాస్ వెబ్‌సైట్‌లో మార్పు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతీ విద్యార్థి పేరు ఎస్ఎస్‌సీ మెమోలో ఉన్న విధంగానే ఆధార్ నందు ఉండాలని, విద్యార్థి ఆదాయ పరిమితి రూ.2 లక్షల నుండి రూ.2.5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇ-పాస్ లో నమోదుకు మొదటగా విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్‌లో ఎస్ఎస్‌సీ వివరాలు ఆధార్ కార్డ్ వివరాలతో సరిపోలిన తర్వాత మాత్రమే తాత్కాలిక 12 అంకెల ఇ-పాస్ ఐడి ఇవ్వబడుతుంది. ఒకవేళ విద్యార్థి ఎస్ఎస్‌సీ మెమోలో పొందుపరిచిన వివరాలు ఆధార్ వివరాలతో సరిపోనియెడల దగ్గరిలోని మీసేవ కేంద్రంలోఆధార్ వివరాలు సరిచేసుకొవాలని సూచించారు. తదుపరి ఆ ఇ-పాస్ ఐడి నెంబర్‌తో దగ్గరిలోని మీసేవ కేంద్రం వద్ద బయోమెట్రిక్ వేయవలసి ఉంటుందని వివరించారు. మూడవ దశలో బయోమెట్రిక్ అనంతరం విద్యార్థి దగ్గరిలోని ఇంటర్నెట్ సెంటర్‌ను సంప్రదించి పూర్తి స్థాయి నమోదు ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత ధవ పత్రాలు జతపరచి సంబంధిత కళాశాలలో సమర్పించాలని,ఇట్టి విషయమై ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాల ప్రధానాచార్యులు వారి కళాశాలలోని విద్యార్థినీ, విదార్థులకు ఈ నమోదు ప్రక్రియపైన అవగాహన కల్పించాలని కోరారు.

షాక్ సర్క్యూట్‌తో ట్రాలీ వాహనం దహనం

నవతెలంగాణ-శాయంపేట



పరకాల నుండి హనుమకొండకు వెళ్తున్న అశోక్ లిలాండ్ ట్రాలీ వాహన క్యాబిన్లో సాంకేతిక లోపంతో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు ఎగిసి పడిన సంఘటన మంగళవారం రాత్రి పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట శివారులోని మూలమలుపుల వద్ద కేజీబీవీ సమీపంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం హనుమకొండ నుండి పరకాలకు అశోక్ లీలాండ్ ట్రాలీ టీఎస్08 యూఏ 9245 వాహనంలో ఎమ్మార్పీ టైర్ల లోడ్ చేసుకొని, పరకాలలో అన్లోడ్ చేసి తిరిగి హనుమకొండ కు వెళ్తుండగా మాందారిపేట మూలమలుపుల ప్రాంతంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో అశోక్ లిలాండ్ ట్రాలీ వాహనం క్యాబిన్లో సాంకేతిక సమస్య తలెత్తి విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగింది. దీంతో మంటలు రావడంతో వాహన డ్రైవర్, ఓనర్ వీ. సతీష్ వాహనాన్ని రోడ్డు పక్కకు ఆపివేశాడు. వాహనంలో ఉన్న హమాలి ప్రశాంత్ డయల్ 100కు కాల్ చేయడంతో, ఎస్సై ప్రమోద్‌కుమార్ పరకాల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకొని ట్రాలీ వాహనం క్యాబిన్ లో ఎగిసిపడుతున్న మంటలను చల్లార్చి అదుపులోకి తీసుకొని రావడంతో, క్యాబిన్ లోపలి భాగం మాత్రమే కాలిపోయింది. ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాలకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వీ. భద్రయ్య, లీడింగ్ ఫైర్‌మెన్ పి.కృష్ణకుమార్, డ్రైవర్ సత్తయ్య, ఫైర్ మేన్లు సత్యం, రాజు, దిలీప్‌లు సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం అక్టోబర్ 02, 2024 www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక
అధ్యక్షులుగా వీరన్న, ప్రధాన కార్యదర్శి రమేష్‌లు ఏకగ్రీవం



నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) గణపురం మండల అధ్యక్షునిగా గోస్కుల వీరన్న ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి, ప్రధాన కార్యదర్శి రామయ్యల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోస్కుల వీరన్న ప్రధాన కార్యదర్శిగా పరికి రమేష్, ఉపాధ్యక్షులుగా కె.రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలుగా కె.సరిత, కోశాధికారిగా పి.రమేష్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి, జిల్లా కార్యదర్శి మాధారపు రామయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడి, పెండింగ్ డీఎలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 'అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ' అనే లక్ష్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో నిరంతరం ప్రాతినిధ్యం చేస్తుంటుందని వ్యాఖ్యానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు రమేష్ నూతన మండల కమిటని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సునీత బి.రాజ్‌కుమార్, పి.శ్రీనివాస్ రామకృష్ణ, ఏ.రాజు, దేవేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరు నమోదు చేసుకోవాలి
టీఎంసీ మెంబర్ డాక్టర్ రాజ్ కుమార్



నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

త్వరలో జరగనున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొనే పట్టభద్రులంతా ఓటరు నమోదు చేసుకోవాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ కోరారు. కాటారం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము ఇటీవల నూతనంగా తెలంగాణ గ్రాడ్యువేట్స్ ఫోరమ్ ఏర్పాటు చేశామని ఇందులో భాగంగా నాలుగు జిల్లాలలో కలిపి 42 నియోజకవర్గాలలో 42 మంది కో-ఆర్డినేటర్లను నియమించి ఓటరు నమోదుకు విస్తృతప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలో ఐదు లక్షల ఓటర్ల నమోదే లక్ష్యంగా విస్తృతంగా పర్యటిస్తూ కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. 2021 నవంబర్ వరకు గ్రాడ్యుయేట్స్ పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఈ ఓటర్ నమోదుకు అర్హులన్నారు. ఇది ఆన్‌లైన్, ఆఫ్ లైన్ రెండు పద్ధతుల ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ పద్దతిలో ఓటు హక్కు నమోదు చేయాలనుకునే పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు ఫారం నింపి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. దీని కోసం డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులతో పాటు ఫోటో, ఈ-మెయిల్ ఐడి అందజేయాలని స్క్రుటీనీ తరువాత ఓటరు జాబితాలో రిజిష్టర్ అవుతుందన్నారు. ఆన్‌లైన్ పద్దతిలో చేసేవారు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపాలని తెలిపారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు గత సెప్టెంబర్18 న కరీంనగర్ జిల్లా కురిక్యాల గ్రామంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్ ఆవరణలో జరిగిన షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాలికల క్రీడా పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, పిడి గుండెల్లి రాజయ్యలు తెలిపారు. పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొనగా శివాజీ, వినయ్‌లు పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, పీడీ గుండెల్లి రాజయ్యలు తెలిపారు. ఎంపికైన వీరు ఈ నెల 2న బీహార్ లోని గయాలో జరుగు జాతీయస్థాయి క్రీడలలో తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎంపికైన విద్యార్థులను, పిడి రాజయ్యను అభినందిస్తూ అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణకి కాకుండా భారతదేశానికి నాయకత్వం వహించాలని అంతర్జాతీయ వేదికలపై భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్ లలిత, పద్మ, విజయ భాస్కర్ ,చందర్ స్పదన అటెండర్ మజార్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కళా ఉత్సవాల పోటీల్లో
ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ
జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

.మహాముత్తారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన మండల కళా ఉత్సవాల పోటీలలో ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ అంశాలలో మూడు మొదటి బహుమతులు అందుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోలో గ్రూపు, క్లాసికల్ డ్యాన్స్, సాంగ్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యా శాఖ అధికారి పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు ఇలాంటి పోటీల వల్ల బయట పడతాయని, విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రకాష్, మీనాజీపేట ప్రధానోపాధ్యాయులు బోడ సుమలత, ఉపాధ్యాయ బృందం కామిడి సతీష్‌రెడ్డి చంద్ర కల, దేవ్ సింగ్, రాం సింగ్, రఘుపతి రెడ్డి, కట్ట సతీశ్ రెడ్డి, రవీందర్‌లు పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగొండ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు. రేగొండ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమ బిందు ఆస్పత్రి పనితీరును, సౌకర్యాలను విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా డాక్టర్ హిమ బిందు ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, లాబరేటరీ, వ్యాక్సినేషన్ స్టోరేజ్, మొదలగు విభాగాలను విద్యార్థులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ హిమబిందు వివరంగా సమాధానాలు ఇచ్చారు.

నేడు కాటారం డివిజన్ లో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

బుధవారం(నేడు) రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాటారం డివిజన్లఓ విస్తృతంగా పర్యటించనున్నట్లుగా దుద్దిళ్ల ముఖ్య సహచరుడు ఆకుల చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మహాదేవ్‌పూర్ మండలంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రభుత్వ వైద్యశాల ముందు, కాటారం మండలంలో కాటారం- భూపాలపల్లి హైవేపై ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా కాటారంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని హైవేపై ఆవిష్కరణ చేయనున్నట్లుగా తెలిపారు. మధ్యాహ్నం మంథని మండలంలోని శివ కిరణ్ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4 మండలాల అంగన్‌వాడీలకు సంబంధించిన "పోషణ్ మహా" కార్యక్రమం, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఇందిరా మహిళా శక్తి , పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లుగా తెలిపారు.

స్వచ్ఛత పరిశుభ్రత పచ్చదనం నిరంతరం కొనసాగించాలి



కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం

పరిశుభ్రత ఒక మహోన్నత కార్యక్రమమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా మండలం లోని చెల్పూర్ లో నిర్వహించిన స్వచ్ఛతా హీ-సేవా 2024 పక్షోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జడ్పీహెచ్ఎస్ పాఠశాల వరకు స్వచ్ఛతపై పాఠశాలల విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హీ-సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణం సృష్టించడమేనన్నారు. గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంభించగలరని కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాలీ సమయంలో 'స్వచ్ఛత కోసం స్మార్ట్ కార్యాచరణ' వంటి నినాదాలతో ప్రజలలో పరిశుభ్రత పట్ల చైతన్యం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛత హీ-సేవా కార్యక్రమాల్లో ప్రజలు పరిశుభ్రతపై మరింత శ్రద్ధ పెట్టేలని, ఇట్టి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరి సహకారం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా మరుగుదొడ్డి వినియోగించాలని తెలిపారు. ఆరుబయట మల, మూత్ర విసర్జన చేయడం సామూహిక నేరమన్నారు. ఆరుబయట మల విసర్జన చేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతాయని తద్వారా అంటు వ్యాధులు ప్రభలి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు పరిశుభ్రత పాటించే విధంగా తెలియచేయాలన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా వారి అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని సూచించారు. పచ్చదనం- పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరూ భాధ్యతగా తీసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈఅవగాహన ర్యాలీలో పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ అవినాష్, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పున:ప్రారంభించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్‌లో మిల్లెట్ (చిరుధాన్యాల) ప్రాసెసింగ్ యూనిట్‌ను పున:ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం గణపురం మండలం చిలుకూరు శివారులో మహిళా గ్రామ సమాఖ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ లోని యంత్రాలను పరిశీలించి, చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలను రుచి చూశారు. చాలా బావుందని మహిళా సమాఖ్య సభ్యులను అభినందించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెల్పూరులో ఏర్పాటు చేసిన మహిళా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పున ప్రారంభించాలని తెలిపారు. రూ.65 లక్షల వ్యయంతో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈమిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు రావాలని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ లో మిల్లెట్ లకు మంచి డిమాండ్ ఉందన్నారు. మిల్లెట్ల ద్వారా చేసిన తిను బండారాలను మార్కెట్‌లో విక్రయించవచ్చని తెలిపారు. ప్రభుత్వం తరఫున మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు సహకారం అందిస్తామని తెలిపారు.



మిల్లెట్ యూనిట్ ద్వారా తయారు చేయబడిన ఆహార వస్తువులు జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు, మహిళా శక్తి కాంటీన్లకు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని డిఆర్డీఓకు సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, డిఆర్డిఓ అవినాష్, డిపిఎం రవి, ఎస్‌బీఎం కో-ఆర్డినేటర్లు వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీజేపీ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని దేశాభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టం చేస్తుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సీపీఐ(ఎం) పార్టీ భూపాలపల్లి పట్టణ జోన్ ప్రథమ మహాసభలను జిల్లా పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య పాల్గొని జెండా ఆవిష్కరించారు ఈకార్యక్రమానికి వంగాల లక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బందు సాయిలు హాజరై మాట్లాడారు. బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజా ప్రయోజనాలకు దేశ అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందని, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులు, ఆదివాసులు, కార్మికులు పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని, బిజెపి విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు. బిజెపి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యూపీఏ ప్రభుత్వంలో సీపీఐ(ఎం) పార్టీ కృషితో అటవీ చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని. చట్టాన్ని బడ్జెట్ లో కోతలు విధిస్తూ బిజెపి పేద ప్రజల కడుపు కొడుతుందని మండిపడ్డారు, ప్రభుత్వాధికారులలో జవాబుదారితనాన్ని పెంచడానికి అవినీతి, అక్రమాలను జరగకుండా నిరోధించడానికి సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన ఘనత సీపీఐ(ఎం) పార్టీన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని, లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు ఆకుదారి రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, నూనెటి నరేష్, ఎండి రజాక్, బి. భిక్షపతి, ఓదేలు, విజయలక్ష్మి, రజిని, రోజా, తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యతగా స్వీకరించాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పరిసరాలు పరిశుభ్రత సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, మానసిక ఆరోగ్యం బాగుంటే నేరం చేయాలనే ఆలోచన రాదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పిజ నారాయణబాబు అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హీ-సేవా అవగాహన ర్యాలీ విద్యార్థులతో కలిసి జిల్లా కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ నుండి జిల్లా ప్రధాన న్యాయస్థానం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పరిశుభ్రత అనే సేవను అందరూ చేయాలని దేశం మొత్తం శుభ్రంగా తద్వారా తయారవుతుందన్నారు. అను నిత్యం మనందరి కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ కార్మికులను గౌరవించాలని, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్రా రావు, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్ కళాశాలలో మంగళవారం సైబర్ నేరాలపై ఎస్సై రేఖ అశోక్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాలకు గురికా వద్దన్నారు. విద్యార్థులు ఇప్పటినుండే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ప్రతివిద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందిం చుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. వాటిని ఎవరైనా సేవిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

మారుమూల ప్రాంతాన వెలసిన జ్ఞాన శిఖరం
డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయునిగా ఎంపికైన నాగరాజుకు సన్మానం

నవతలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్, పలిమెల మండలంలోని మానవ వనరుల విద్యా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగిగా కాంట్రాక్ట్ పద్ధతిలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న మేడిగడ్డ నాగరాజు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన టీఆర్‌టీ-2023 (డీఎస్సీ) పోటీ పరీక్షలలో భౌతిక రసాయన శాస్త్రం విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐదవ ర్యాంకు సాధించి భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ తెలంగాణ మండల బాధ్యులు ఎల్కటి శరత్ ఆధ్వర్యంలో మంగళవారం మేడిగడ్డ నాగరాజును సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి అంజం సిద్దికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ బాబు, కళ్యాణి, సాంబయ్య లచ్చిరెడ్డి, మల్లేశం, అనిల్, సునీత, అఖిలేష్, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ఎంఐఎస్ స్వాతి, సీఆర్‌పీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఫలితాల్లో మెరిసిన కుసుమం లేళ్ల స్వప్న రాణి..
మండలంలో మరో 15 మంది ఉపాధ్యాయుల ఎంపిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ డీఎస్సీ- 2024 ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. ఈ ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన లేళ్ల సమ్మయ్య-బానక్కల పెద్ద కుమార్తె లేళ్ల స్వప్నరాణి, సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. ఎస్ఏ హిందీ సబ్జెక్ లో 9వ ర్యాంక్ లాంగ్వేజ్ పండిట్ హిందీ సబ్జెక్ట్‌లో 13 వ ర్యాంక్ సాధించి ఔరా అనిపించింది. ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎందరో యువతకు ఆదర్శంగా నిలిచి, తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందాన్ని నింపింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన స్వప్నరాణి తోపాటు ఇదే గ్రామానికి చెందిన నగనూరి సాయి కృష్ణ, బండం రాణి, సరిత, సౌజన్య స్వప్న, కవిత, అంబటిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, గోనె సాయికుమార్, నరసింహస్వామి, ఇటీవల చనిపోయిన రామచంద్రం, మేడిగడ్డ ఎర్రని, బొమ్మపూర్ ప్రవీణ్, సుధాకర్ కాళేశ్వరం గ్రామానికి చెందిన నగేష్, బెగులూరు గ్రామానికి చెందిన శివ, ఆంజనేయులు ఎంపిక కావడంతో తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు

మంత్రి దుద్దిళ్ల పర్యటన వివరాలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలంలో బుధవారం(నేడు)ో ఉదయం8 గంటలకు మహదేవ్‌పూర్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రభుత్వ వైద్యశాల ముందు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటారం మండలంలో ఉదయం 9 గంటలకు కాటారం-భూపాలపల్లి హైవేపై ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఉదయం 10 గంటలకు గాంధీ జయంతి సందర్భంగా కాటారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని కాటారం హైవేపై మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనున్నారు. మంథని మండలంలో మధ్యాహ్నం 1 గంటలకు మంథని శివ కిరణ్ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4 మండలాల అంగన్‌వాడీలకు సంబంధించిన "పోషణ్ మహా" కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధిశాఖ, ఇందిరా మహిళా శక్తి, పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహమ్మద్ యాకూబ్ పాషా

నవతెలంగాణ-గణపురం



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంకు పేరుతో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని యూనియన్ బ్యాంక్ మేనేజర్. మహమ్మద్ యాకుబ్ పాషా అన్నారు. బుధవారం 'నవతెలంగాణ'తో మాటాడుతూ సైబర్ నేరగాళ్లు యూనియన్ బ్యాంక్ పేరు తో గ్రూపులో ఏపీకే ఫైల్ పేరుతో లింక్‌లు పంపించి లింకు ఓపెన్ చేయగానే డబ్బులు పోతున్నాయని, మొబైల్ ఫోన్లలో గ్రూపుల ద్వారా పర్సనల్‌గా బ్యాంకుల పేరుతో వచ్చే మెసేజ్ లు ఓపెన్ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్లు లింకులు పంపిస్తారన్నారు. అది ఓపెన్ చేయగానే మొబైల్ ఫోన్ హ్యాక్ అవుతుందన్నారు. ఆ వ్యక్తి ఉన్న అన్ని గ్రూపులలో యూనియన్ బ్యాంక్ ఏపీకె ఫైల్ వస్తుందన్నారు. ఫోన్ హ్యాక్ ఆయన వ్యక్తి తెలిసినవారు కావడం వల్ల మనోడు ఏదో మెసేజ్ పంపించాడని ఆ లింకును వాళ్లు ఓపెన్ చేస్తే లింక్ ఓపెన్ చేసిన వ్యక్తి ఖాతాలో నుండి డబ్బులు. పోతాయన్నారు. ఆ వ్యక్తి ఏ గ్రూపు లో ఉన్నాడో అన్ని గ్రూప్ లలో చైన్ సిస్టమ్‌గా పోతుందన్నారు. దీంతో ప్రజలు ఏలింక్‌లు ఓపెన్ చేయవద్దన్నారు. ఫోన్ హ్యాక్ అయిన వ్యక్తిని గుర్తించి రింపో చేయాలన్నారు. యూనియన్ బ్యాంక్ ఎవరిని ఆధార్ కార్డు ఎంటర్ చేయాలని చెప్పారన్నారు. అవసరమైతే పిలిపించుకొని వర్జినల్ ఆధార్ కార్డును స్వయంగా తీసుకుంటామన్నారు. ఫోన్ హ్యాక్ కాగానే 1930కు కాల్ చేయాలని. బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరో ఆకతాయి పంపిన మెసేజ్ తో డబ్బులు వృధాగా పోనీయ వద్దన్నారు. ప్రజలు చైతన్యవంతులు అయితేనే సైబర్ నేరాలను అరికట్టవచ్చన్నారు. రివార్డు పాయింట్స్ వచ్చాయని, తదితర ఫైనాన్స్ ల పేరుతో లోన్లు ఇస్తామని చెప్పి కొత్తగా మోసం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దన్నారు. ప్రవేట్ కంపెనీ ఫైనాన్స్ వారు ఆన్‌లైన్ ద్వారా లోన్లు ఇవ్వరని ఇచ్చిన ముందుగా డబ్బులు అడగరని డబ్బులు అడిగితే అది ఫేక్ ఫైనాన్స్ అని గుర్తించి ఫోన్లు కట్ చేయాలన్నారు. ప్రతిరోజు గ్రామాలలో ప్రజలు సైబర్‌కు బలవుతున్నారన్నారు. ప్రజలు అప్రమత్తమై ఏ సమస్య ఉన్నా యూనియన్ బ్యాంక్ వచ్చి సంప్రదించాలన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై రేఖ అశోక్

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. ప్రతిరోజు ప్రజలు లింక్‌లు ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకుంటున్నారన్నారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించినప్పటికీ లింక్‌లు ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఏలింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. డబ్బులు పోయిన వెంటనే గంటలోపు సైబర్ క్రైమ్‌కు ఫోన్ చేసి చెప్పాలని అనంతరం గణపురం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

మేడిగడ్డకు భారీ వరద.. 85 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి భారీగా వరద వస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి దీంతో మంగళవారం 2 లక్షల 12 వేల 30 క్యూసెక్కుల వరద రాగా, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రవాహ తీవ్రతను భారీ నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా ప్రవాహ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు ప్రక్రియ ప్రారంభం
తహసీల్దార్ శ్వేతా రావు

నవతెలంగాణ-రేగొండ

వరంగల్, ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ టీచర్స్ పదవీ కాలం మార్చి 29న ముగుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా (భూపాలపల్లి) 108 నియోజకవర్గంలోని మండలాలకు చెందిన అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమయిందని తహసీల్దార్ శ్వేతారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ పదవీ కాలం మార్చి 29న ముగిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు సెప్టెంబర్ (30) సోమవారం నుంచి అర్హులైన టీచర్లు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో తమ ఓటును కలిగి ఉండేందుకు అర్హులైన టీచర్స్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశంతో భూపాలపల్లి జిల్లాలోని 108 పరిధి మండలాలోని ఉపాధ్యాయులు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.



రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలి

4న జరిగే నిరసన ధర్నాను విజయవంతం చేయాలి
మాజీ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేసి ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షతన జరిగిన పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న తొర్రూరులో జరిగే నిరసన ధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జీసిసి మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు తీగల దయాకర్, సింధే రామోజీ, వల్ల సుందరరామ్ రెడ్డి, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు చింత రవి, బస్వా మల్లేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించొద్దు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



ప్రయివేటు యాజమాన్య పాఠశాలల్లో దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించవద్దని విద్యాశాఖ మండల అధికారి కొమురయ్య తెలిపారు. డివిజన్ కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటా్లడుతూ ప్రభుత్వ, విద్యాశాఖ అధికారుల ఆదేశాలను తప్పకుండా పాటించాలని అన్నారు. ఒకవేళ ప్రయివేట్ యాజమాన్యం ప్రత్యేక తరగతులంటూ నిర్వహిస్తే ఆపాఠశాలలపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. యూడైస్ ప్లస్ డ్రాప్ బాక్స్ లోని విద్యార్థి, విద్యార్థులను, టీచర్ ఎర్రర్స్ లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రయివేటు పాఠశాల యాజమాన్య సిబ్బంది పాలకుర్తి శ్రీధర్, సతీష్ రెడ్డి, జోసఫ్, సంజీవ రెడ్డి, సరళ, మల్లేశం, శ్రీనివాస్, వీల్ ఫోర్డ్, స్వప్న, శివతేజ, కమలాకర్, ఎమ్మార్సి సిబ్బంది గిరి, సునీత, లవన్, జ్యోతి, శ్రీలత, రమేష పాల్గొన్నారు.

లక్కీడ్రా ద్వారా విజేతల ఎంపిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మంగళవారం జనగామ ఆర్టీసీ డిపో పరిధిలో డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణీకుల్లో లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. మొదటి విజేతగా జి.సరస్వతి, జనగామ, రెండవ విజేతగా కేవీ.లక్ష్మి, జనగామ, మూడవ విజేతగా రాజేశ్వరి, అలిపూర్ ఎంపికైనారు. ఎంపికైన ఈ ముగ్గురికి విలువైన బహుమతులు(డిన్నర్ సెట్లు) అందజేయడం జరుగుతుందని జనగామ డిపో మేనేజర్ ఎస్.స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), ఆఫీస్ సూపరింటెండెంట్ వై. యాదమణి రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. యాకయ్య, స్టేషన్ మేనేజర్, ఎం. సమ్మయ్య, మహిళా ప్రయాణీకులు పాల్గొన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డిప్ తీసి డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణీకులు వారి ప్రయాణం అనంతరం టికెట్ పై వారి పేరు ఊరు సెల్ నెంబర్ వ్రాసి బస్సులో ఉంచిన బాక్స్ లో వేయాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు.

అత్యాచార నిందితుడిని ఉరితీయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ జనగామ కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర కురమ మంగళవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ 7వ తరగతి చదువుతున్న సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన కురుమ బాలిక పైన జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి ఘటనలు ఎక్కడా జరక్కుండా ఉండాలంటే కొత్త చట్టాలు తీసుకొచ్చి శిక్షలు కఠినంగా అమలు చేయాలని కోరారు.

కల్లు గీత కార్మికులు ఆర్థికంగా బలపడాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కల్లు గీతా కార్మికులు ఆర్థికంగా బలపడాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటమల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నమిలిగొండ గ్రామంలోని గీతాకార్మికులకు మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు ఆధ్వర్యంలో సభ్యత్వాలు, గుర్తింపు కార్డులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో గీతాకార్మికులు ఎదగాలని ఆకాంక్షించారు. గీతాకార్మికుల రక్షణ కోసం 'కాటమయ్య రక్ష' అనే సేఫ్టీ కిట్లను ముందుకు తెచ్చిందని అన్నారు. కల్లు గీసే సమయంలో చెట్టు ఎక్కిన తర్వాత ప్రమాదవశాత్తు చాలా మంది గీత కార్మికులు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారని, చెట్టు నుంచి తాళ్లకు వేలాడబడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. ఒకవేళ ప్రమాదం సంభవించినా సెఫ్టీ కిట్లతో ప్రాణాలకు ముప్పు ఏర్పడకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేసిందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, టీసీఎస్ అధ్యక్షులు పులి స్వామి, బత్తిని సత్యనారాయణ, పులి తిరుపతి, తాళ్ళపల్లి తిరుపతి, పులి యాకయ్య, శ్రీనివాస్, సాయిలు, భిక్షపతి, తాళ్ళపల్లి యాదగిరి, క్రిష్ణ, నర్సయ్య, అబ్బాస్, మినుముల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపిక

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్




కరీంనగర్ జిల్లాలో కురిక్యాల గ్రామంలో జరిగినటువంటి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాల, బాలికల రాష్ట్ర స్థాయి ఎంపికలో ప్రతిభ కనబరచినరాజవరం జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎడ్ల సింధు, స్టేషన్ ఘనపూర్ హోలీ క్రాస్ పాఠశాలలో 9వ చదువుతున్న హర్షవర్ధన్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారని మంగళవారం రాజవరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, జిల్లా షుటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వరకు బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలో జాతీయ స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిల్పూర్ మండల విద్యాధికారి గోవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, షారీలా, పద్మాదేవి, పోగుల కిషన్ కుమార్, సోమేశ్వర్, స్వర్ణలత, ఫిజికల్ డైరెక్టర్ కుమార్, సింధును అభినందించారు.

తెలంగాణ రాష్ట్ర నాటక సమాజ సమాఖ్య

గౌరవ అధ్యక్షుడుగా రవీందర్ రావు

నవతెలంగాణ-లింగాలఘణపురం

తెలంగాణ రాష్ట్ర నాటక సమాజల సమాఖ్య అధ్యక్షుడు ఆకు సదానందం ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరడోజు సదానంద చారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం మండలం లోని నెల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివాస్ నగర్ కాలనీలో జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా అక్కెనపల్లి రవీందర్, గౌరవ అధ్యక్షుడు నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావు , ముఖ్య సలహాదారు కొత్త వెంకటరెడ్డి, కన్వీనర్ వైకుంఠం ,ముఖ్య కార్యదర్శి గా వంగ వెంకటేశ్వర్లు, కోశాధికారి గా చెరుకు పాపయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ రామోజీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు యాదవరెడ్డి ,బీమ్మోగాని అంజయ్య, రాజశేఖర్ రెడ్డి, రమేష్, సోమయ్య, ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కార్యకర్తలకు అందుబాటులో అండగా ఉంటా : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు నిత్యం అందుబాటులో ఉంటూ అందరికి అండగా ఉంటానని డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్మెట్ట మండలం కన్నెబోయినగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నెబోయిన బాల నర్సయ్య న్యూమోనియాతో బాధపడుతూ చికిత్స కొరకు నిలిమా హాస్పిటల్లో చేరగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి నిమ్స్ కి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వెంటనే నిమ్స్‌కి వెళ్లి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా , డీసీపీ రాజ మహేంద్ర నాయక్

నవతెలంగాణ-జనగామ



జిల్లాలోని శామీర్పేట్ లోని పసరమడ్ల రోడ్డు నందు గల రుద్రమదేవి వృద్ధాశ్రమంలో మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా, రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోం ఫౌండర్ సుగుణమ్మ ముఖ్య అతిథికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఈ వృద్ధాశ్రమం నడుస్తుందని, ఈ ఆశ్రమం 100-130 పడకలు ఉన్న ఈ ఆశ్రమం ల్లో 15-30 మంది వరకు వద్దులు ఉంటున్నారన్నారు. ఆశ్రమ వృద్దులందరూ చాలా చక్కగా సాంస్కతిక కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు.వయోవద్దులకు వయసు అనేది ఉండదని, వయసుతో సంబంధం లేకుండా నచ్చినట్లు జీవించే హక్కు వారికి ఉన్నదన్నారు.

పిల్లలు తల్లిదండ్రులకు ప్రేమ, ఆప్యాయతలను పంచాలని, వారిని సరిగా చూసుకోవాలన్నారు. తల్లిదండ్రులు, వయోవద్దుల పోషణ, సంక్షేమ చట్టం - 2007" ప్రకారం వయోవద్దుల ఆరోగ్యం, వారి బాగోగులను వారసులు తప్పనిసరిగా చూసుకోవాలాన్నారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన పెంచాలని, అలాగే మండల ఐసీడీఎస్ సమావేశాల్లో ఈ చట్టం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. తల్లితండ్రులు తమ పిల్లలకు ఆస్తిని రాసిచ్చాక, సరిగా చూసుకోని పక్షంలో ఆస్తిని తిరిగి పొందుటకు ఈ యాక్ట్ ద్వారా ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. అలాగే జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా అప్పీల్ చేసుకోవచ్చని, ఇందుకు మూడంచెల సిస్టమ్ ఉందని, ఎవరైనా ఇబ్బందులకు గురైతే అప్పీల్ చేయాలని, ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యాక్ట్ అనేది ఎంతో మంచి యాక్ట్ అని..ప్రతి చిన్న విషయానికి కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. వయసు అనేది నంబర్ మాత్రమే అని, మీ సామర్థ్యాలతో మరింతగా ముందుకు వెళ్ళాలని తెలిపారు.

అనంతరం డీసీపీ మాట్లాడుతూ1990 నుంచి ఈ అంతర్జాతీయ వయోవద్దుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఇది 34వ వయోవద్దుల దినోత్సవమని, పిల్లలు పెద్దలను పోషించాలని, ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని.. పోలీస్ యంత్రాంగం తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తి రాసిచ్చేప్పుడు చాలా జాగ్రత్త వహించాలని, ఆశ్రమంలోని వద్ధులు ఆరోగ్యంగా ఉండాలని, ప్రతిరోజూ నడక చేయాలని, యాక్టివ్ గా ఉండాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవం - 2024 ప్రతిజ్ఞ చేయగా, ఆశ్రమంలోని వద్దులను, జిల్లా వయోవద్దుల కమిటీ సభ్యులను సన్మానించారు. అలాగే సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 01 వరకు నిర్వహించిన ఐడిఓపి వీక్ కార్యక్రమాల్లో భాగంగా ఆశ్రమంలోని వద్దులకు ఆట పోటీలు ఏర్పాటు చేయగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా అంతర్జాతీయ వయోవద్దుల దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ జరిగింది.

ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, డీఆర్డీఏ వసంత, జిల్లా వయవద్దుల కమిటీ సభ్యులు కన్నా పరశురాములు, కేథరిన్ హేమలత, మర్రి జనార్దన్ రెడ్డి, తెలంగాణ ఆల్ రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజయ్య, కార్యదర్శి రామస్వామి, సిడిపిఓలు ఫ్లోరెన్స్, రమాదేవి, వద్ధాశ్రమం నిర్వాహకులు, సిబ్బంది, వాలంటీరు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తరచుగా రక్తదానం చెయ్యాలి

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ రావు

నవతెలంగాణ-జనగామ



ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచుగా రక్త దానం చేయడం అలవాటు చేసుకోవాలని జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు అన్నారు. అక్టోబర్ 1న స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో గల రక్త నిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జనగామ రక్తనిధి కేంద్రాన్ని బలోపేతం చేయాలని అందుకు స్థానికంగా ఉండే స్వచ్ఛంద సంస్థలు యువకులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు ఈరోజు రక్తదానం చేసిన దాతలను ఆయన అభినందించారు రక్తదానం చేయడం వల్ల శరీరంలోని శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటామని, యువకులలో ఉన్న అపోహలు తొలగించుకోవాలని ఆయన సూచించారు. రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు కష్ణ జీవన్ బజాజ్, జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ కమిటీ జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ రోడ్రిక్స్ తొలుత రక్త దానం చేసి మొదలైన ఈ రోజు శిబిరంలో వివిధ సంస్థల నుండి దాతలు పాల్గొని 31 యూనిట్ల రక్తదానం చేసినట్లు రక్త నిధి అధికారి డా. పి. కరుణాకర్ రాజు తెలిపారు. రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు, ఐ.ఎం.ఏ., పాస్టర్స్ పాల్గొన్న ఈ శిబిరంలో ఇంకా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్, ఆర్.ఎం. ఓ. లక్ష్మీనారాయణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సంగీత, పలు మార్లు రక్తదానం చేసిన పట్టణ ప్రముఖులు మల్లిగారి రాజు తదితరులు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ జనగామ సొసైటీ చైర్మన్ డా. డి.లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా రెడ్ క్రాస్ పక్షాన ఒకరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తారని యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు, అలాగే సేవాభిలాషగల ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యులు గా చేరాలని ఆహ్వానం పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు వై. సంజీవరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు జి. ప్రమోద్ కుమార్ గుప్త, పాస్టర్స్ సామ్యూల్ కరుణాకర్, రవి కుమార్, రెవరెండ్ సీహెచ్ ప్రభాకర్, వైద్య ప్రముఖులు డా. ప్రభాకర్, డా ఎల్ అశోక్ కుమార్, డా. మోర్తాల దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రభుత్వ పాఠశాలల్లో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు బొంకూరి మహేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. పాఠశాలకు ఆలస్యంగా వస్తున్న ఉపాధ్యాయులను కాపాడే పరిస్థితుల్లో కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయని ఆరోపించారు. ఉపాధ్యాయులపై తమకు గౌరవముందని, సమయపాలన పాటించని ఉపాధ్యాయులే ఇలావుంటే విద్యార్థులకు క్రమశిక్షణ ఎలా నేర్పిస్తారని అన్నారు. మారుమూల గ్రామాల్లోని, గిరిజన తండాల్లో, ఒకరిదద్దరు ఉపాధ్యాయులున్న చోట సమయపాలన పాటించకపోవడంతో నమ్మకం పోతోందని, తద్వారా కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలలు మూసి వేసే అవకాశం లేకపోలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను వెలికితీస్తే వ్యక్తిగతమంటూ, తమ విద్యార్థి సంఘ నాయకుడిపై ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఈకార్యక్రమంలో జీడి మోష, కలకోటి అఖిల్, చాగంటి రమేష్, బొంకూరి ప్రవీణ్, గుగ్గిళ్ళ ప్రదీప్, ఆదిత్య పాల్గొన్నారు.

క్షతగాత్రుల కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామ శివారు మూలమలుపు వద్ద లారీ బోల్తా పడి ముగ్గురికి గాయాలు కాగా మంగళవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, క్షతగాత్రుల కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లారీ ప్రమాదంలో గాయపడిన మహిళలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్తం

గ్రామాల్లో పేరుకపోయిన చెత్తాచెదారం
వచ్చేది పండుగ సీజన్...
సొంత గ్రామాలకు చేరుకుంటున్న ప్రజలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్ద ఎత్తున పేరుకపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ప్రధానంగా పారిశుద్యం పడకవేసింది,మురుగు కాలువ లలో చెత్త, చెదారం పేరుకుపోయి దోమలు, ఈగలకు ఆవాసాలుగా మురికి కాలువలు నిండిపోయినాయి,ప్రజల ఆరోగ్యం గాలికి వదిలిన ప్రత్యేక అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలలో పారిశుద్యం, మురికి కాలువల నిర్మాణం ,అలాగే గ్రామాలలో అంతర్గత రహదారుల్లో గుంతలు పూడ్చి నీరు నిలువ లేకుండా చేయాలని అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంది..గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలనో అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. గ్రామాలలో రోజురోజుకు పేరుకుపోయిన మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను మండల కేంద్రంతో పటు గ్రామాలలో ఇండ్ల పై నుండి వెళుతున్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను మార్చాలని, గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా ప్రత్యేక అధికారులపై ఉంది.వర్షకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని గ్రామాలలో తరచుగా గడ్డి మందు, దోమల నివారణ మందు పిచికారి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఏ గ్రామంలో కూడా అలాంటి పనులు చేపట్ట లేని పరిస్థితి ఏర్పడింది. ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేకమైన దష్టి పెట్టాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కనీస అవసరాలు తీర్చని అధికారులు
బెల్లంకొండ వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి

మండల కేంద్రంతో పాటు గ్రామాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తీసి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని వెంటనే అధికారులు స్పందించి గ్రామాలలో మురుగు కాలువలు గుంతలు చెత్తాచెదారం లేకుండా చేయాలని ఆయన కోరారు లేనియెడల పెద్ద ఎత్తున సమస్యను తీసుకువెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందర ఆందోళన చేపడతామని అన్నారు.

ఉత్తమ్‌కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి ఇటీవల పితృవియోగం కలగడంతో మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పరామర్శించారు. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

బోల్తా పడిన లారీ

యువతితో పాటు మహిళలకు గాయాలు
లారీ సామాగ్రి కింద ఇరుక్కుపోయిన యువతి

నవతెలంగాణ-పాలకుర్తి



రోడ్డు దాటుచున్న మహిళను తప్పించబోయి అదుపుతప్పి లారీ బోల్తా పడన సంఘటన మంగళవారం మండలంలోని గూడూరు గ్రామ శివారులో చోటు చేసుకుంది. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డితో పాటు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సహారా పూర్ ప్రాంతం నుండి విజయవాడకు ఫైబర్ డోర్స్ లోడుతో దారి తెలియక వెళుతున్న లారీ గూడూరు శివారులో గల మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడడంతో యువతి తో పాటు ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయని తెలిపారు. మూలమలుపు వద్ద మహిళ రోడ్డు దాటుచుండగా గమనించిన లారీ డ్రైవర్ ఎలాంటి ప్రమాదం జరగకుండా మహిళను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడిందని తెలిపారు. యువతి తో పాటు మహిళలు ఉన్న మార్గంలో లారీ బోల్తాపడడంతో ఉప్పునూతల రమ్య చేయి లారీ సామాగ్రి కింద ఇరుక్కుపోవడంతో గ్రామస్తులు యువతిని కాపాడారని తెలిపారు. ఉప్పునూతల రమ, బెల్లి గౌరమ్మలకు గాయాలయ్యాయని మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తరలించామని తెలిపారు. ఫైబర్ డోర్ లోడుతో లారీ బోల్తా పడటతో లారీ లో ఉన్న డోర్లన్నీ పడిపోయాయని తెలిపారు. లారీ తో పాటు డోర్ల కింద ఎవరైనా ఉన్నారేమో అనుమానంతో ఫైబర్ డోర్లన్నీ అక్కడి నుండి ట్రాక్టర్ల ద్వారా పోలీస్ స్టేషన్కు తరలించామని, బోల్తాపడిన లారీని క్రేన్ సహాయంతో లేపి పోలీస్ స్టేషన్కు తరలించామని తెలిపారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడని అన్నారు. గ్రామస్తుల సహకారంతో గూడూరు శివారులో గల మూలమలుపు వద్ద ముళ్ళ చెట్లను తొలగించామని అన్నారు. సంఘటన స్థలాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సందర్శించి పరిశీలించారు. లారీ ప్రమాదంలో గాయపడిన యువతిని మహిళలను కాపాడేందుకు కషిచేసిన ఎస్ఐలతో పాటు పోలీసులను ఏసిపి అభినందించారు. సహకరించిన గూడూరు గ్రామస్తులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్సైలు మోడం సాయి ప్రసన్నకుమార్, సజన, రాజు లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత గల విద్యార్థులు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024-25 సంవత్సరంనకు గాను స్కాలర్షిప్ అర్హత కల్గిన విద్యార్థిని/విద్యార్థులందరు ఇ-పాస్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్ మంగళవారం తెలిపారు. జిల్లాలోని ఎస్సీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అర్హత కల్గిన విద్యార్థిని/విద్యార్థులందరూ ఇంటర్నెట్ ద్వారా ఇ-పాస్ వెబ్సైట్ లో 10వ తరగతి మెమో రిజిస్ట్రేషన్/హాల్టికెట్ నెంబర్ తో ఆధార్ కార్డ్ నెంబరు ఒక వేళ ఏదైనా పేరులో మార్పులు- చేర్పులు ఉంటే ఎస్ఎస్సీ లోఉన్న విధంగా ఆధార్ కార్డ్ లో మీ-సేవ నందు మార్పులు చేసుకోవాలన్నారు. ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డ్ లోని వ్యక్తిగత వివరాలు ఒకేవిధంగా ఉన్నట్లయితే ఆ విద్యార్థిని విద్యార్థులకు ఒక గుర్తింపు నెంబరు జెనెరెట్ అవుతుందని, ఈ నెంబర్ తో మీ- సేవ లో బయో మెట్రిక్ వివరాలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. అప్లికేషను నెంబరు ను సంబంధిత కళాశాలలో ఇచ్చి మిగతా దరఖాస్తు పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. 2024-25 సంవత్సరంనకు ఆదాయ పరిమితి 2 లక్షల నుండి 2.50 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. విద్యార్థిని/విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట్ట మండలం కన్నబోయిన గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నబోయిన బాల నరసయ్య అనారోగ్యంతో మరణించగా. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి, కుటుంబ దీనస్థితిని చూసి చలించిపోయిన కిరణ్ కుమార్ 5,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీఇచ్చారు. . ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జయరాం నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు పరుశురాం యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజ్ కుమార్ నాయక్,వెల్దండ మాజీ ఎంపీటీసీ భూపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుస్సా అంజయ్య, మచ్చు పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
బుధవారం అక్టోబర్ 02, 2024
www.navatelangana.com



వైద్య ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
డీఎంహెచ్‌వో మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది రైతులు ప్రజలకు రోగులకు అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్ ఆదేశించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేయడం వల్ల వరద ప్రభావిత ప్రాంతాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపులు సమర్థవంతంగా నిర్వహించి సీజనల్ వ్యాధులను అదుపులో ఉంచగలిగామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ప్రతి నెల క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించాలన్నారు. కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ మలేరియా, చికెన్ గునియా, ఎక్కడైనా నమోదైనట్లయితే దానికి సంబంధించిన పూర్తి చికిత్సను అందించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈసమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి డాక్టర్, లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా ఉపమాస మీడియా అధికారి ప్రసాద్, వైద్యాధికారులు,ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు గీత, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ ఎర్రజెండా స్ఫూర్తితో ఉద్యమించాలి
సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు ఎర్రజెండా స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారామయ్య అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆకుల లక్ష్మయ్య కాలనీ ఐదవ శాఖ మహాసభ ఎండీ.ఇమామ్ అధ్యక్షతన జరిగాయి. ఈ మాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) పార్టీని వార్డు వార్డుల్లో బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజావ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అందుకు సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు. ముందుగా సీపీఐ(ఎం) పార్టీ అరుణాపతాకాన్ని సీపీఐ(ఎం) శాఖ నిర్మాణ బాధ్యుడు కుమ్మరి కుంట నాగన్న ఎగురవేశారు. ఈమధ్యకాలంలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్ చర్చించారు. నూతన కార్యదర్శిగా బోడ శంకర్, చిట్టిమల్ల ఉపేందర్, సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న. శ్రీరాములు శాతక్క, బాలు, మోహన్ వెంకన్న, పాషా, రఘు, కర్ణాకర్, మధు, మలసూరు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

నవతెలంగాణ-గార్ల:

రైతులు మిర్చి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేవీకే మల్యాల శాస్త్ర వేత్తలు కిషోర్, క్రాంతికుమార్‌లు అన్నారు. మండలంలోని రాజు తండా, మర్రిగూడెం గ్రామాలలో మిర్చి పంటలను వ్యవసాయ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం మిర్చి పంటలలో పైముడత, క్రింది ముడత, నల్లి సమస్య కనబడుతుందని దీని నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ, ఒక్క లీటర్ నీటికి, 19:19:19 ఒక్క లీటర్ నీటికి 5 మీ.లీటర్ల చొప్పున కలిపి మొక్క పూర్తిగా నేల తడిచే వరకు పిచికారీ చేయాలని చెప్పారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలకు సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎవో కె.రామారావు,రైతులు ఉన్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మైరాడ సంస్థ మండల కోఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని మంగళవారం రైతుల పండించే పంటలో రసాయనాలు తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించే విధంగా ఎలా పండించాలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందరు తాము పండించే పంటలలో రసాయనాలు తగ్గించి కషాయాలు ఉపయోగించి సేంద్రియ పద్ధతులతో పంటలు ఏ విధంగా పండించుకోవాలో అగ్రి ఇన్ పుట్ సెంటర్ ద్వారా కొన్ని రకాల కషాయాలు తయారుచేసి గ్రామంలోని రైతులందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ సేంద్రియ కషాయాల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . దీనివల్ల రైతుల ఆరోగ్యలు దెబ్బతినకుండా అలాగే నేల కూడా పాడవకుండా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన నేలను అందించడం కోసం మైరాడ సంస్థ మండలంలోని అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులను చైతన్యపరచడం జరుగుతుందన్నారు రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజ్‌మెంట్ డైరెక్టర్ కళ్యాణ్ , అగ్రోనోమిస్ట్ . చిట్టిబాబు, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ బందు దర్గయ్య మురళి, వెంకన్న, యాకన్న, నాగలక్ష్మి కళ్యాణి , పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి
మండల ప్రత్యేక అధికారి జినుగు మరియాన్న
ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాలను, నెల్లికుదురు కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్టు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న తెలిపాడు. మంగళవారం బ్రాహ్మణ కొత్తపెల్లి పాఠశాలను కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించి వసతులు, ఆహారాన్ని పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, ఆహారాన్ని, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. నెల్లికుదురు మండలాన్ని జిల్లాలోనే ఉత్తీర్ణతలో ముందంజలో ఉంచే విధంగా సకల చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్‌గా కొలువు సాధించిన బోనగిరి శ్రీధర్

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ (బంగ్లా)కు చెందిన బోనగిరి శ్రీధర్ టెన్త్ వరకు రాఘవ విద్యానికేతన్ మరిపెడ (బంగ్లా)లో చదువు కున్నారు. ఇంటర్మీడియట్ (ఆర్ డీ ఆర్ ఏం) జూనియర్ కాలేజ్ లో, డిగ్రీ శీలం సిద్ధారెడ్డి డిగ్రీ కాలేజ్ ఖమ్మంలో,(బీఈడీ) ఉస్మానియా యూని వర్సిటీ (ఎంఎస్ సీ) కాకతీయ యూనివర్సిటీలో ప్రస్తుతం సింగరేణి పాఠశాల ఇల్లందులో కాంట్రాక్ట్ టీచర్ గా పనిచేస్తూ జీవనం గడిపే సమయంలో సోమ వారం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో బయాలజీలో 5 ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు.. ఆయన కళ నెరవేరటంతో కష్టపడి కొలువు సాదించిన శ్రీధర్‌ను చిన్ననాటిమిత్రులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

డీఎస్సీలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన నరేష్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించిన ఆ గ్రామ వ్యక్తి నరేష్ ఇటీవల నిర్వహించిన డీఎస్సీ-2024 లో మహబూబాబాద్ జిల్లాలో తెలుగు విభాగంలో ప్రథమ ర్యాంకు సాధించినందుకు నరసింహుల గూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం చే ఘనంగా శాలువాతో సత్కరించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మావతి తెలిపారు. మంగళవారం డీఎస్సీ- 2024 ఫలితాల్లో ఎస్ఏ తెలుగు విభాగంలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన బండారి నరేష్ కు పుష్పగుచ్చం అందించి శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు హరినాథ్ , శ్రీనివాస్ సుకన్య, రమేష్, వీరేందర్, సంగ శ్రీనివాస్, సయ్యద్, మమతలు పాల్గొన్నారు.

అధికారులు ప్రజా సమస్యలు విస్మరిస్తే వేటు తప్పదు



జనరల్ బాడీ సమావేశంలో
ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ప్రజా సమస్యలు విస్మరిస్తే వేటు తప్పదని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అధికారులను హెచ్చరించారు మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయం విధివిధానాలు, అస్తవ్యస్తమైన పరిణామాలు, అధికారులు మారాలి లేదంటే మాత్రం చర్యలు వేరే విధంగా ఉంటాయన్నారు. వైఖరి మార్చుకోవాలన్నారు ఇంటికి వెళ్ళాక తప్పదన్నారు. పత్తిపాకకు వెళ్లే రోడ్డును త్వరతగతిన పూర్తి చేయండి అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఒకరి ఇద్దరి కోసం ప్రజలను వారి ప్రయాణాన్ని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇంట్లో కూర్చోని ఆధికారులు పని చేయవద్దు అలానే చేస్తామంటే మాత్రం వారిని, పర్మినెంట్ గా ఇంట్లోనే కూర్చునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో కరెంటు సమస్య పట్ల ట్రాన్స్ కో ఆధికారులు నిర్లక్ష్యం తీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వీడకపోతే ఊరుకోను. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానన్నారు. న్నారు. ఇది పేదల ప్రభుత్వమని ప్రతి పేదవాడకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని, నియోజకవర్గంలో 3500 ఇల్లు వస్తాయని, అర్హులైన ప్రతి నిరుపేద వాడికి ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిన బదనాం చేసినా సహించనని హెచ్చరించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి మారినేని వెంకన్న కమిషనర్ నోముల రవీందర్, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం కలువల గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ మహాసభ సుంకరి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈశాఖ మహాసభకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాల వల్ల ప్రజల్లో గందరగోళ పరిస్థితులు ప్రజల్లో పెరిగిపోతున్నాయని బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో పేదరికం,నిరుద్యోగం పెరిగిపోతుంటే మోడీ మాత్రం మతోన్మాద జపం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దేశంలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి పది మాసాలు అయినా ధరలు తగ్గించకపోగా నిత్యవసర ధరలు పెంచి దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతున్నారన్నారు. దేశంలో మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అఘాయిత్యాలను, అత్యాచారాలను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు . కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,పెంచిన నిత్యవసరుల వస్తువులపై ధరలు తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ శాఖ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) పార్టీ కల్వల గ్రామ శాఖ కార్యదర్శిగా తాడబోయిన లింగమ్మను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కల్వల గ్రామ శాఖ కార్యదర్శి తాడపైన లింగమ్మ మాట్లాడుతూ శాఖ కార్యదర్శిగా నన్ను ఎంపిక చేసిన గ్రామ కమిటీకి జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోవు రోజులలో గ్రామంలో ప్రజా సమస్యలపై ముందుండి పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవనం మండల పార్టీ నిర్మాణ బాధ్యులు గునిగంటి రాజన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, సీపీఐ(ఎం) పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం అల్లుగొండ సావిత్రి, కవాటి నరసయ్య, చాగంటి కిషన్, వ శాఖ సభ్యులు పోతనబోయిన ఉప్పలయ్య కొడకండ్ల సత్తిరెడ్డి మల్లెపాక యాకయ్య, వివిధ రంగాల కార్మికులు చెక్కల కట్టయ్య, ముప్పరవి , లింగాల వెంకన్న, భాష తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ..



సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

భారత దేశంలో మూడవసారి బీజేపీ పార్టీ అధికారంలోకి రావడంతో మతాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశమంతా అల్లకల్లోలం అవుతుందని సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కంఠాయపాలెం గ్రామంలో పార్టీ గ్రామ మహాసభ అఫ్జల్ బీ, గజ్జి రామ్మూర్తి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు సోమిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈమహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనవాల సిద్ధాంతము ప్రకారం మతాల మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి ఉండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈరెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడిందని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బీజేపీ నేతలు ఆటలు ఆడుతున్నారని వారు ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని ప్రజల్లోకి వెళ్ళాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్, జిల్లా కార్యదర్శి నక్క సైదులు, టౌన్ కార్యదర్శి యాకయ్య, పున్నం సారయ్య, మర్కా సాంబయ్య, బోర స్వామి, జితేందర్ రెడ్డి, శంకర్, రామ్ రెడ్డి, ఎల్లయ్య, నిమ్మల సోమయ్య, గజ్జి రామ్మూర్తి, నజీర్, సోమలక్ష్మి, ఉమ్మగాని యాకయ్య, సోమయ్య, శోభన్ ,అనిల్ కుమార్, రాము, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) సత్తా చాటాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు

నవతెలంగాణ- కురవి



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ సత్తా చాటే విధంగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన శాఖల మహాసభలో మాట్లాడారు. మహాసభ ప్రారంభ సూచికంగా ఆరుణ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నాగయ్య జెండా ఎగురవేశారు. ఈమహాసభలకు గంధసిరి శ్రీనివాస వ్యవహరించారు. ఈకార్యక్రమంలో రాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో సీపీఐ(ఎం) పార్టీ వారిని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాపాలన అందివ్వడానికి వీలవుతుందని, అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు కూడా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మోడీ పేదల సమస్యలను వదిలి కార్పొరేట్లకు అనుకూల విధానాలు చేపడుతున్నారని, దానివల్ల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి దార దత్తం చేస్తున్నాడని దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అమలు చేయాలని కోరారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఎన్షన్ ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం వెంటనే పెంచాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు ఆరోగ్య కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మలేడి కోటయ్య మండల నాయకులు నల్లపు సుధాకర్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య, గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, మాలోతు కిషన్‌నాయక్, జ్యోతిబసు,, హరినాయక్ అచ్చాలి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కురవి గ్రామ కార్యదర్శిగా కట్ల కృష్ణయ్య, లింగ్యా తండ కార్యదర్శిగా లావుడియా హరినాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేడుకలకు సిద్ధమవుతున్న బతుకమ్మ ఘాట్స్
ఆనేపురంలో ఎంపీవో పరిశీలన

నవతెలంగాణ -మరిపెడ

బతుకమ్మ సంబరాలకు పల్లెల్లో బతుకమ్మ ఘాట్స్ సిద్ధమవుతున్నాయి.

ఈనేపథ్యంలో మరిపెడ మండలంలోని అన్ని చెరువుల దగ్గర బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఆనేపురం గ్రామంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి ధారావత్ సోమ్లా నాయక్ పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా సోమ్లనాయక్ మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చే బతుకమ్మ సంబరాలకు ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లకు సిద్ధం చేసిందన్నారు. అన్ని గ్రామాలలో చెరువు మత్తడి వద్ద బతుకమ్మ గొబ్బెమ్మలు ఏర్పాటు చేసుకొని తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న ఈ వేడుకలకు ప్రభుత్వం తరపున అన్ని గ్రామ పంచాయతీలలో లైట్లు రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.





వయో వృద్ధులు జీవన శైలిమార్చుకోవాలి
వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 14567
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్

మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్ధులు) వీలుంటే తమ జీవనశైలిని మార్చుకోవాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధులు) తమ జీవన శైలిని మార్చుకోవాలన్నారు, స్మార్ట్ ఫోన్, కంప్యూటర్, ల్యాప్‌టాప్ తదితర ఆన్‌లైన్‌సేవలు వినియోగించుకుంటే తమ పని తాము చేసుకున్నట్లు ఉంటుందని, వీలున్న వయోవృద్ధులు సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సీనియర్ సిటిజన్స్‌లను గౌరవించాలని, వారి ద్వారానే మనందరం ప్రస్తుతం ఉన్నామని తెలిపారు. సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని సన్మానించామన్నారు. వయోవృద్ధులకు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ 14567 కు కాల్ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జడ్పీ సీఈవో నర్మద, అడిషనల్ డిఆర్డిఓ శాంతి కుమారి, సిడిపిఓలు శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, సంబధిత శాఖల సిబ్బంది చంద్ర శేఖర్, సాగంగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం
మండల అభివద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు
విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రజా సమస్యలను పట్టించుకొని వాటిని పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చేసిందన్నారు. ఇనుగుర్తి మండలం ఏర్పాటుకు ఎన్నో సమస్యలను ఎదుర్కొని అసెంబ్లీ సమావేశంలో ఇనుగుర్తి మండలాన్ని ప్రకటిస్తారా.. లేక రాజీనామా చేయాలా అని ఆనాడు ప్రస్తావించడంతో వెంటనే కేసీఆర్ మండలాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సహకారంతో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసే క్రమంలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో చేయలేకపోయామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న ఇనుగుర్తి మండలానికి పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పై వచ్చేటప్పుడు ఆరోపణలను నమ్మవద్దని పార్టీ క్యాడర్, ప్రజలను కోరారు. తెలంగాణకు కేసీఆరే భవిష్యత్తు అని, ఆయన ఖచ్చితంగా మళ్ళీ సీఎం అవుతారని పునరుద్ఘాటించారు. ఈసమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ నీలం దుర్గేష్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, జాటోత్ హరినాయక్, దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, జాటోత్ హరిశ్చంద్ర మంగ్య నాయక్, రామన్న రవి, వెంకన్న, రజనీకాంత్, రాజేష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంతండా ముంపు బాధితులకు చేయూత

నవతెలంగాణ -మరిపెడ



గత నెల సెప్టెంబర్ 1న సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన మరిపెడ మండలం సీతారాంతండా వాసులకు మంగళ వారం మరిపెడ సెయింట్ అగస్టీన్స్ పాఠశాల యాజమాన్యం చేయూ తనందించింది. ఆకేరు వాగు శివారులో ఉన్న సీతారామ తండాను వరద నీరు చుట్టేసింది. దీంతో తండా వాసులు ఇంటి పరిసరాలను వదిలి గుట్టల పైకి తరలి వెళ్లారు. వరద నీరు ఇంట్లోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న సరుకులు తడిసి ముద్దయ్యాయి. విషయం తెలుసుకున్న సెయింట్ అగస్టీన్ పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ సిస్టర్ దీన కరస్పాండెంట్ సిస్టర్ షీనాటోమ్, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్రాన్సీలు స్పందించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు , ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలతో పలు రకాల నిత్యవసర సరుకులను కొనుగోలు చేశారు. సీతారాం తండాలో వరద తాకిడికి గురైన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సంచులలో నిత్యవసర సరుకులను పోగు చేసి బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా తండావాసులు పాఠశాల యాజమాన్య బృందానికి కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిస్టర్లు జ్యోతిస్ ట్విన్సీ ఆగ్నస్, ఉపాధ్యాయుడు వి.శేఖర్, ఉపాధ్యాయులు విజయ, అశోక, కుమారి, పాఠశాల, విద్యార్థి నాయకులు ఎల్.చరణ్, శ్రీజ, ఇందు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిపి సిబ్బందికి ఘన సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని భంజారా గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు స్వచ్ఛత హీ-సేవ కార్యక్రమంలో భాగంగా శాలువాతో ఘనంగా సత్క రించినట్లు ఆ గ్రామ పంచా యతీ పంచాయతీ కార్యదర్శి కడారి ఉమేష్ తెలిపారు. మంగళవారం మల్టీ పర్పస్ వర్కర్లు గుండెపాక నరసయ్య, ఇరుగు వీరయ్య, మంగళంపల్లి నరసయ్యలు గ్రామానికి చేసిన సేవలు చేసినందుకు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'కారుణ్యజ్యోతి'లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ ఉషారాణి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మలను పేర్చి మైదానంలో కోలాట నత్యాలు వేస్తూ బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియా దాసు, వైస్ ప్రిన్సిపల్ కుమారం స్వామి, ఉపాధ్యాయ బందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను మరిచిపోవద్దు అని కస్తూర్బా గాంధీ బాలికల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి రంగురంగుల పూలను సేకరించి అందమైన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలను పాడుతూ ఆడి పాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు తేజస్విని, షాహిన, రజని,రజిత, పల్లవి, రాజ్యలక్ష్మి, యశోద, సుజాత, ఉమ, కవిత, కమల, సుమలత, డి.రజిత, స్వప్న విద్యార్థినిలు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని విజ్‌డం పాఠశాలలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ముందస్తు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ప్రజల సంస్కృతి, పండుగలను విద్యార్థులకు తెలియజేయడం కోసం పాఠశాలలో ప్రతి సంవత్సరం వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానో పాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ తెలిపారు. విద్యార్థులు వారి ఉపాధ్యాయులతో కలిసి ఆటపాటలతో ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థులు ఉపాధ్యాయురాలు ఆటపాటలతో సంబరంగా ఆడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో, ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పాఠశాలలకు దసరా సెలవుల సందర్భంగా చివరి పనిదినం కావడంతో విద్యాసంస్థలో అందరూ కలిసి వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లహరి పబ్లిక్ స్కూల్ కారిస్పాండెంట్ రవిచందర్, ప్రిన్సిపాల్ ఉమారాణి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కుమార్, స్వాతి, శ్రీదేవి, లక్ష్మీ, సహిస్తా తఫిమ్, సునీత, రాజరాణి పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాల, సెయింట్ థెరిసా విద్యోదయ, కస్తూర్బా గురుకులం, ఆదర్శ పాఠశాలతోపాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లోలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూలనే దేవుడుగా పూజించే పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.కార్యక్రమంలో కరెస్పాండెంట్ మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన, విద్యోదయ పాఠశాలలో కరస్పాండెంట్ నాగార్జున్‌రెడ్డి, డైరెక్టర్ పారిజాతం, సెయింట్ థెరిస్సా పాఠశాలలో కరస్పాండెంట్ యాకుబ్‌రెడ్డి, డైరెక్టర్ మమతరెడ్డి, కస్తూర్బా ప్రత్యేక అధికారి రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కాశిబుగ్గలోని ఎల్లమ్మ గుడి వద్దగల శ్రీసరస్వతీ విద్యా నికేతన్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాల వారికి తెలియజేసేందుకు తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్త యుగేందర్ రావు, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీసాయి విజ్ఞాన భారతిలో...

లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీ సాయి విజ్ఞాన భారతి హై స్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ 21రకాల పూలతో తమ పాఠశాల ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు బతుకమ్మలను అత్యంత వైభవంగా పేర్చి ఆడినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను శశిధర్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐ (యు) మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. మండలంలోని రంగాపురం పంచాయతీ కార్యదర్శి రామారావుకు ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందించారు. అనంతరం మార్త నాగరాజు మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగ వస్తున్న తరుణంలో గ్రామంలోని వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, వర్షాభావ పరిస్థితులలో రోడ్లపై ఏర్పడిన గుంతలను పునర్నిర్మాణం చేయాలని, గ్రామంలోని దళిత కాలనీలలో వీధిలైట్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామంలోని ఆడపడుచులు బతుకమ్మలు ఆడుకోవడానికి సరైన స్థలాన్ని పరిశీలించి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.



డీఎస్సీలో రెడ్లవాడ వాసికి జిల్లా ర్యాంక్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో సోషల్ స్కూల్ అసిస్టెంట్లో జిల్లాస్థాయిలో ఐదో ర్యాంక్ సాధించాడు. చిన్న తనంలోనే తల్లిని కోల్పోయిన శ్రీనివాస్ చదువుపట్ల ముందునుండి చురుకుగా ఉంటూ కాకతీయ విశ్వ విద్యాలయంలో ఎకనామిక్స్‌లో పీజీ పూర్తి చేసిన శ్రీనివాస్ ప్రస్తుతం మణుగూరులోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతూ జూనియర్ లెక్చరర్ పోస్టులో సైతం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం వెళ్లి ఉద్యోగం కోసం వేచిచూస్తున్నాడు. సోమవారం విడుదలైన డిఎస్సీ ఫలితాల్లో జిల్లా స్థాయి ర్యాంక్ తో ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.



ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పర్వతగిరి మండల పీఆర్‌టీయు శాఖ కార్యవర్గం పక్షాన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఏనుగల్ పీఎస్ హెచ్‌ఎం మల్సూర్య, నామి నేట్ అసోసియేట్ అధ్యక్షు లుగా ఎన్నికైన లింగమూర్తి, ఉపాధ్య క్షులుగా ఎన్నికైన మధు సూదన్ రెడ్డి, కిషోర్, కార్యదర్శులుగా ఎన్నికైన మధుసూదన్, రాజ్ కుమార్, బీమ, ప్రవీణ్, మహిళా కార్యదర్శిలు నాగమణి, రాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్న భవాని తదితరులను పిఆర్‌టియు టి ఎస్ మండల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్యరాములు, ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శులు నరసింహారావు, విశ్వనాథం, మండల అసోసియేటివ్ అధ్యక్షులు పాక కుమార్, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.



మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహి స్తుండగా పస్ర చౌరస్తాలో వాహనాలను తనికీలు చేస్తుండగా వాహనాలు నడుపుతున్న కొంత మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించగా పలువురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు అని తెలిసి వారిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.



మానసిక ప్రశాంతత కోసమే ఎగ్జిబిషన్

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్

మానసిక ప్రశాంతత కోసమే వరంగల్ నగరంలో ఓం చండె శ్వరి ఫన్‌ఫేర్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారని అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఇస్లామీయ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మంగళవారం మంత్రి సురేఖ ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మిరియాల దర్మేందర్(శ్రీకాంత్), కొక్కుల సతీష్ మాట్లాడుతూ డిల్లీ, అగ్రాలో ఉన్న తాజ్‌మహల్, ఎర్రకోట తరహాలో వరంగల్‌లోని ఈ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. అందువల్ల వీక్షకుల మనస్సులను ఆకట్టుకోవడంతో పాటు నిజంగా ఢిల్లీ, అగ్ర, లండన్ వెళ్లి చూసిన అనుభూతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత్ కుమార్ గుప్తా, మండల సురేష్, మహమ్మద్ ఫిరోజ్ పాల్గొన్నారు.



హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చొద్దు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

వరంగల్‌లో ఇండ్లను క్రమబద్ధీకరించాలని సదస్సు

నవతెలంగాణ-వరంగల్



హైడ్రా పేదల జోలికి పోవద్దని, హైడ్రా పేరుతో పేద లను భయాందోళనలకు గురిచేయడం తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్‌లో ఓఫంక్షన్ హాల్ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని సదస్సు నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే. బాష్మియా అధ్యక్షతన సదస్సు నిర్వ హించారు. కూనంనేని సాంబశివరావు హాజరై మాట్లాడారు. హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలను ఆక్రమించిన పెద్దల కట్టడాలను కూల్చాలని, పేద, మధ్య తరగతి వర్గాలను ఇబ్బంది పెట్టరాదని అన్నారు. రాష్ట్రంలో చెరువులు, కుంటల వివరాలపై శ్వేత పత్రం ప్రకటించాలని, వాటిలో పరిరక్షించాల్సిన స్థలాలలో పేదల నివాసాలు ఉంటే వారికి ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పులు చేసి అన్నిరకాల అనుమతులు తీసుకుని ఇల్లు కట్టుకుంటే కూల్చడం సరికాదని, వారికి అనుమ తులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో అలాంటి పేదల జోలికి పోవద్దని, వరంగల్ నగరంతో సహా రాష్ట్రంలో ఎక్కడికి హైడ్రా వచ్చినా పేదలు అడ్డుకుంటారని హెచ్చరించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా గుడిసె వాసులకు పట్టాలు ఇస్తామని మాట ఇచ్చారని, హైడ్రా పేరుతో ఆందోళన చెందుతున్న పేదలకు ప్రభుత్వం మరోసారి ప్రకటన చేసి భరోసా ఇవ్వాలని సూచించారు. పేదల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని, గడిచిన పదేళ్లలో ఒక్క మంచి పనీ చేయని ఆ పార్టీల నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ఆ రెండు పార్టీలు మోస పూరిత పార్టీలని, వారి మాటలు నమ్మొద్దని కోరారు. సిపిఐ వందేళ్ల ఆవి ర్భావం సందర్భంగా మహాసభలను ఖమ్మంలో నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.

భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడింది సిపిఐ

ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి అన్యాక్రాంతం కాకుండా కాపాడి పేదల ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేసింది సిపిఐ పోరాటాల వల్లనేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, గుండె బద్రి, సంగి ఎలేందర్, తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే కేఆర్ నాగరాజు పదవికి రాజీనామా చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాదిగలను కించపరిచేలా మాట్లాడటం సబబు కాదని, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మాలల ఓట్లతో మళ్లీ గెలవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. వర్ధన్నపేట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూ మాదిగలను కించపరిచేలా మాదిగ ఓట్లతో గెలవలేదు..మాలల ఓట్లతోనే గెలిచానని చెప్పుకోవడం సిగ్గు చేటని తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో మాలల ఓట్ల సంఖ్య పదివేలకు దాటదని, మాదిగల సంఖ్య దాదాపు 70వేల ఓట్లు ఉంటాయని, మాదిగలు ఓట్లు వేస్తేనే ఎమ్మెల్యే అయ్యావని విమర్శించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలిపితే, ఎమ్మెల్యేగా కొనసాగుతూ రాజ్యాంగాన్ని ధిక్కరించి మాలలందరిని ఒక ఏకతాటిపై రావాలంటూ ఏబిసిడి వర్గీకరణను ధిక్కరించడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. అన్నదమ్ముల్లా కలిసుటున్న వాళ్లను కొట్లాట పెట్టించేలా మాట్లాడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి సంపత్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎలిగడ్డ ప్రభాకర్, మేడ యాకయ్య, మేడ సోమయ్య, చంద్రమౌళి, విజయ్, జలగం ఐలయ్య, టి ఎల్ బాబు, సునీల్, రాజు, సుధాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దిష్టిబొమ్మ దగ్ధం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ 'గుడులు కడితే బిచ్చగాళ్ల తయారవుతారు' అని చేసిన వాఖ్యలకు నిరసనగా మంగళవారం బీజేపీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇప్పటికైనా వారు తమ తప్పును గమనించి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట రూరల్ మండల అధ్యక్షులు రాజు, రాయపురం కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం పాల్గొన్నారు.

వయోవృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద

జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు

నవతెలంగాణ-ములుగు



వయోవృద్ధులు మన సమాజానికి అమూల్యమైన సంపద అని, వారి హక్కులను గౌరవించడం మన భాధ్యత అని జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు అన్నారు. మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. గౌరవంగా వృద్ధాప్యం, ప్రపంచ వ్యాప్తంగా వద్ధులకు సంరక్షణ బలోపేతం చేయడం, మద్దతు వ్యవస్థల ప్రాముఖ్యత అనే నేపథ్యంతో ప్రభుత్వం నిర్వహించిన అవగాహన, వినోదాల వారంలో భాగంగా (సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 01) ఈ ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శిరీష మాట్లాడుతూ వయోవృద్ధులు అంటే మన సమాజం అనే మహా వక్షానికి బీజాలు అని, అలాంటి వయో వృద్ధులను సంరక్షించడం, వారిపైన ప్రేమ చూపడం ప్రతీ ఒక్కరూ భాధ్యతగా భావించాలని అన్నారు. అనంతరం మహిళ, శిశువు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా తరపున వయోవృద్ధుల సంక్షేమానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (ఇన్చార్జి స్థానిక సంస్థలు) సంపత్ రావు మాట్లాడుతూ వయోవృద్ధులు మన సమాజానికి అమూల్యమైన సంపద అని, వారి హక్కులను గౌరవించడం మన భాధ్యత అని అన్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో ఉన్న నిర్లక్ష్య పూరితమైన రకమైన భావజాలాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం వయోవృద్ధులు సంరక్షణ చట్టాన్ని 2007లో తీసుకువచ్చిందని తెలిపారు. అనంతరం వయోవృద్ధుల సంఘం నాయకులు జగన్నాథం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వా సుపత్రిలో వృద్ధులకు ఒక ప్రత్యేక వెల్ నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో రీక్రియేషనల్ క్లబ్ ఏర్పాటు చేయాలని, సుదూర ప్రాంతాలనుండి వివిధ కార్యక్రమాల కొరకు జిల్లా కేంద్రానికి వస్తున్న వయో వృద్ధుల కోసం జిల్లా కేంద్రంలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కస్తూర్బాగాంధీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సామ్రాజ్యం మాట్లాడుతూ వద్ధులు తమ పిల్లలపై ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోవడం బాధాకరమని, వారు ఎంత మూగ వేదన అనుభవిస్తున్నప్పటికీ వారు తమ పిల్లల పరువు ప్రతిష్టల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయిని లక్ష్మీ కాంతమ్మ, జిల్లా వైద్య అధికారి అల్లెం అప్పయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడారు. వద్ధులకు వివిధ అంశాల్లో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చూపిన వయోవృద్ధులకు అదనపు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందించారు. వయోవృద్ధుల సంక్షేమం కొరకు పని చేస్తున్న వివిధ సంఘాల నాయకులను శాలువాతో సన్మానించారు. చివరగా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జి మల్లీశ్వరి, ఈపి ప్రేమలత, కె ముత్తమ్మ, సీనియర్ అసిస్టెంట్లు మీర్జా బేగ్, పి శంకర్, కె శంకర్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, డీసీపీయూ, సిహెచ్ఎల్, సిసిఐ, డిహెచ్‌ఈడబ్ల్యూ సఖి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రవర్తకుడు గూళ్ల వెంకటయ్య

బదిలీ సన్మాన సమావేశంలో ఎంఈఓ

నవతెలంగాణ-మంగపేట



విద్యార్థులను క్రమశిక్షణలో పెడుతూ విద్యా పరమైన సలహాలు సూచనలు ఇస్తూ జిల్లాస్థాయిలో వారు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేసిన ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య విద్యారంగ ప్రవర్తకుడని ఇన్చార్జి ఎంఈఓ పొదెం మేనక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రదానాచార్యులు నాయిని వీరేందర్ అధ్యక్షతన వెంకటయ్యకు బదిలీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం గ్రామ ప్రముఖులు, ప్రజాసేవ చారిటబుల్ సంస్థ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ వెంకటయ్యను పూల మాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మేనక మాట్లాడుతూ గడిచిన ఏడేండ్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని డిజిటల్ విద్యను, ప్రవేశ పెట్టడమేగాక కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించడంలో కళాశాల వరకు సీసీ రోడ్డు వేయడంలో వెంకటయ్య అపారమైన కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. మూడేండ్లుగా కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకులను సాధించడంలో అధ్యాపకులను విద్యార్థులను ప్రోత్సహించిన తీరు అభినందనీయమన్నారు. పేరు ఆశించకుండా వెంకటయ్య చేసిన శ్రమను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు గుర్తించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గుర్తించి బంగారు పథకంతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె రజిత వై రేణుకాదేవి ఎం సంతోష్ కుమార్, ఎం లక్ష్మణ, పి. అనిల్‌కుమార్, జే రవీంద్రనాయక్, బి.శ్రీనివాస్. ఎం చిరంజీవి,వందన, వైష్ణవి, అమ్మిన శ్రీనివాసరాజు, జి సతీష్, టి నరేష్ పాల్గొన్నారు.

బీమా పారిశుద్ధ్య కార్మిక కుటుంబాలకు ఆర్థిక ధీమా

-పంచాయతీ కార్యదర్శి యుగేందర్

నవతెలంగాణ-ఖానాపురం



పారిశుద్ధ్య కార్మికులకు బీమా చేయడం వలన వారి కుటుంబాలకు ఆర్థిక ధీమా ఉంటుందని మంగళవారిపేట పంచాయతీ కార్యదర్శి యుగేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక తపాలా కార్యాలయంలో బీమా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులు పగలనకా రాత్రనక పారిశుధ్య నిర్వహణ కొనసాగిస్తుంటారు. విధి నిర్వహణలో భాగంగా ప్రమాదం ఏర్పడితే వారి కుటుంబాలకు ఆర్థికంగా ధీమా ఉండేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు బీమా చేపించినట్లు తెలిపారు. స్థానిక తపాలా కార్యాలయంలో నూతన అకౌంటు తీసుకునే వారికి 300తో కలిపి బీమ రూపాయలు 520 మొత్తం 820 రూపాయలు బీమాతో రూ.10 ప్రమాద బీమా ఒక సంవత్సరం పాటు వర్తిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న ముగ్గురు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ రక్షణ నిమిత్తం వారి పేరు మీద బీమ తీసుకున్నట్లు వారు తెలిపారు.

మహర్షి కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహర్షి విద్యా సంస్థల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి వాటిని పూజించి కళాశాల ఆవరణలో ఉంచి లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో నత్యం చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.1016, ద్వితీయ బహుమతిగా రూ.516 రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ఎస్ వెంకటరెడ్డి, నరెడ్ల సంజయ్ అధ్యాపక బృందం తడక సుధాకర్, ఆర్ శాంతకుమార్, సుమన్, నరేష్, రాజు, లక్ష్మణ్, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



తాడ్వాయి : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని ఊరట్టం, మేడారం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్, సాయిబాబా అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం, ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా స్థాయిలో ఎస్సీ, ఎస్టీలపై దాడులను పర్యవేక్షించే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను ప్రతి మూడు నెలలకో సారి క్రమం తప్పకుండా నిర్వహించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి. చుంచు రవి జిల్లా కలెక్టర్‌ను మంగళవారం కోరారు. గతంతో మూడు నెలలకోసారి సమావేశాలు నిర్వహించేవారని, కానీ 14నెలలుగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే రూ.25వేల పరిహారం చెల్లించి, చార్జీషీటు దాఖలు అయ్యాక 50 శాతం, కేసు పూర్తి అయ్యాక మిగతా మొత్తం చెల్లిస్తుంద, కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి బడ్జెట్ రాక జిల్లా వ్యాప్తంగా 36 మంది పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ విచారణలో ఉన్న కేసులను వేగవంతం చేసి వెంటనే చార్జిషీట్ చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు తెలిపారు.ప్రతి నెల 30న రెవెన్యూ, పోలీసుశాఖ సిబ్బంది గ్రామాల్లో సివిల్ రైట్స్ దినం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ హక్కులపై అవగాహన కల్పించాలని కోరారు.



జీపీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-ములుగు

మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీ వర్కర్ ఆయన ఇనుముల సాంబయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ములుగు ఎంపీడీవో రామ కృష్ణకు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ (ఏఐయుటిసి) ఆధ్వర్యంలో మంగళ వారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎండీ అమ్జద్‌పాషా పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ వర్కర్ సాంబయ్య మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వర్కర్‌గా చేరి ట్రాక్టర్ నడుపుకుంటూ ప్రమాదవశత్తు దెబ్బలు తలిగి పక్క టెముకలు విరిగిపోయాయని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సాంబయ్య కుటుంబాన్ని సాంబయ్యకు వైద్య చికిత్స అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సదయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రమేష్, పంచాయతీ యూనియన్ నాయకులు మామిడి సుధాకర్, ఓదెలు పాల్గొన్నారు.

డివిజన్, మండల, గ్రామ కమిటీలు రద్దు

అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని డివిజన్, మండల, గ్రామ కమిటీలను రద్దు చేస్తున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అనుమతితో జిల్లాలోని డివిజన్ స్థాయి నుంచి గ్రామ కమిటి వరకు కమిటీలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు.రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు పోయేలా నూతన కమిటీలను రానున్న రోజులలో ఏర్పాటు చేస్తామని అన్నారు.అప్పటి వరకు ఎలాంటి కమిటీలు ఉండబోవని స్పష్టం చేశారు.త్వరలోకమిటీలను బలోపేతం చేసేందుకు సంఘం నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

70మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ-ములుగు

జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు చేయించారు. జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఇప్పుడు పేదలకు వరంగా మారింది. జంపన్న ట్రస్ట్ ప్రారంభించిన అతికొద్ది కాలం లోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుంది. నిరుపేదలకు తనవంతు సహకారం అందించా లన్నదే లక్ష్యంగా జంపన్న చారి టబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న కంటి చూపు సమస్యలతో బాధ పడుతున్న వద్ధులకు ఒక పెద్ద కొడుకుల ఆలోచన చేసి హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ సిబ్బందితో ములుగు జిల్లాలోని తన ఆఫీసులో కంటి సమస్యలతో బాధపడుతున్న వద్ధులకు కొరకు మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి 300మందికి ఆదివారం అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. మొదటి విడతలో భాగంగా సోమవారం 70మందికి హైదరాబాదులోని శంకరా కంటి హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహించారు. భూక్య జంపన్న హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ చేరుకొని దగ్గరుండి కంటి ఆపరేషన్ చేయించుకున్న వద్ధుల యోగక్షేమాలు చూసుకుంటూ కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని ములుగు చేరుకున్నారు.



విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని రామోజీ కుమ్మరిగూడెం తండాలో రైతు భూక్యా శంకర్ చెందిన పాడిగేదె మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. సుమారు ఈ పాడి గేదె విలువ 60వేల వరకు ఉంటుందని తెలిపారు. గేదె మృత్యువాత పడటంతో మా కుటుంబం జీవనాధారం కోల్పోయామని తమకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించాలని బాధితుడు శంకర్ కోరారు.

నవతెలంగాణ
7
హనుమకొండ
బుధవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

పార్టీ పటిష్టత కోసం సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామస్థాయిలో పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నర్ర రాజు, ఉపాధ్యక్షులుగా బొత్స మహేందర్, బైరి రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా కల్వల సతీష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, మాజీ సర్పంచులు అరికిళ్ళ ప్రసాద్, బైరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి లు మేకల శ్రీనివాస్, గొట్టుముక్కల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, నాయకులు మోహన్, కరణ్ బాబు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ స్థల పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటలోని తాళ్లకుంట చెరువుసమీపంలోని సద్దుల బతుకమ్మ నిర్వహించే ప్రదేశాన్ని మంగళవారం పరకాల సర్కిల్ సిఐ పి.రంజిత్‌రావు, తహశీల్దార్ కల్వల సత్యనారాయణ సందర్శించి పరిశీలించారు. ఆ ప్రాంగణాన్ని చెత్తాచెదారం లేకుండా డోజర్ తో చదును చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు శిఖరంలో చిన్న పిల్లలు వెళ్లకుండా భారీకేడులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎమ్మార్వై శరత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, నాయకులు మారపల్లి కట్టయ్య, రంగు బాబు పాల్గొన్నారు.

ఎంఈఓకు సీఎస్ఐ కరస్పాండెంట్ సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎంఈఓగా బిక్షపతి ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ ను సిఎస్ఐ కరస్పాండెంట్ రెవరెండ్ సామ్‌జార్జ్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రాజన్న పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి సంఘాల శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

పద్మ బ్రాహ్మణులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షులు మార్త రాజకుమార్ అధ్యక్షతన జిల్లా ప్రథమసమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పద్మ బ్రాహ్మణులకు హెల్త్ కార్డులు జారీ చేసి కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల ఓంకార్ శాస్త్రి, క్యాతం రాజకుమార్ శాస్త్రి, తౌటం శ్రీనివాస్, మాజీ ఎంపీడీవో గొల్లపల్లి విద్యాసాగర్, సామల బిక్షపతి, రంగు యాదగిరి, చిందం కర్ణాకర్, మామిడి శివ సాయి, మామిడి సురేష్, కుసుమ రామకృష్ణ, రాచర్ల రాజు పాల్గొన్నారు.

భూ కేటాయింపుపై హర్షం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి మైలారం వెళ్లే దారిలో సర్వేనెంబర్ 40, 41లో అతి పురాతనమైన కనకదుర్గ దేవాలయ స్థలంపై విచారణ చేసిన ఆర్డీవో కే. నారాయణ 2.02 గుంటల భూమి, వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఉన్నట్లు లోకాయుక్తలో నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన వంగరి సాంబయ్య రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ కనకదుర్గ ఆలయ భూమిని చుట్టుపక్కల రైతులు కబ్జా చేయడంతో లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఆర్డీఓ విచారణ చేపట్టి భూమిని నిర్ధారించడమే కాక ఆలయానికి వెళ్లే రోడ్డు స్థలాన్ని హద్దులు పాటించడంతో రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పంపు ఆపరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలోనీ గ్రామపంచాయతీ కార్యాలయాలలో పనిచేస్తున్న పంపు ఆపరేటర్లకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఫణీచంద్ర పాల్గొని మాట్లాడుతూ భగీరథ నుండి సరఫరా అయ్యే నీటిని, ట్యాంకుల నుండి సమయాల వారీగా పంపు ఆపరేటర్లు గ్రామంలో విడుదల చేయాలని సూచించారు. సింగిల్ ఫేస్, త్రిఫేస్ మోటార్లు, ప్యానెల్ బోర్డుల గురించి మిషన్ భగీరథ డిఈఈ మధు కుమార్, ఇంట్రా ఏఈఈ వెంకటేష్, గ్రిడ్ ఏఈఈ వహీద్ వివరించారు. నాలుగు రోజులపాటు మిషన్ భగీరథ పథకం అమలు తీరుపై శిక్షణ ఉంటుందని తెలిపారు. రెండవ రోజు నీటి నాణ్యత గురించి, మూడవరోజు చేతిపంపుల నిర్వహణ, నాలుగవ రోజు ప్లంబింగ్, పైపులైను లీకేజీ, నల్ల కలెక్షన్ గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్ కుమార్, పంపు ఆపరేటర్లు పాల్గొన్నారు.

సాంకేతిక సింపోజియం రీసర్చ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం రీసర్చ్-24 క్యాలెండరు ఆవిష్కరణ మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సింపోజియం రీసర్చ్-24 ద్వారా విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్ డిసిప్లినరీ ఇంజినీరింగ్ రంగాలలో అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి ఇది సాంకేతిక వేదిక అని కొనియాడారు. దీనివల్ల విద్యార్థి సంఘంలో నాయకత్వ నైపుణ్యం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవడుతయ. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్,కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ నెట్వర్క్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తో కూడిన 10 ఇంజనీరింగ్ విభాగాలు, యంబిఎ వారు వివిధ సాంకేతకపరమైన వర్క్‌షాప్ లు నిర్వహిస్తారని తెలిపారు.రీసర్చ్ ఫెస్ట్ సందర్భంగా పేపర్ ప్రెజెంటేషన్‌లు అన్ని శాఖలకు సాధారణ కార్యకలాపంగాను, కాష్ ప్రైజ్ రూ 1లక్ష వరకు ఉంటుందని, అంతే కాకుండా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, రియల్ స్ట్రిక్, ట్రెజర్ హంట్, 50 కిపై చిలుకు సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. నరసింహారావు, ఐయస్‌టిఈ కిట్స్ చాప్టర్ చైర్మన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ టి.మధుకర్ రెడ్డి, కో-కోఆర్డినేటర్స్, డాక్టర్ ఎస్. సునీల్ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ బి.విజయ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, పిఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి,డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, ఐయస్ టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ కె మణి జయంత్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శి బి.బద్రినారాయణ, 120 మంది విద్యార్థులు హాజరయ్యారు.

సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండగ

ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్

శారద విద్యాలయం హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-పరకాల

తెలంగాణ సంప్రదాయ, సంస్కృతికి అద్దంపట్టే పండగ బతుకమ్మ అని శారద విద్యాలయ హై స్కూల్ ప్రిన్సిపాల్ మార్కసత్యనారాయణ గౌడ్ అన్నారు. పరకాల పట్టణంలోని శారదా విద్యాలయం హైస్కూల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మను ఒక చోట పేర్చి పాఠశాలలో విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆవాసం... మురుగుతో సావాసం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వానొచ్చింది... వరదొచ్చిపోయింది.. కానీ మురుగు వదల్లేదు. గత 20 రోజుల నుంచి ఆవాసాల మధ్యలో తిష్ట వేసినా మురుగుతో స్థానికులు సావాసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఓవైపు దుర్వాసన, మరోవైపు దోమల కాటుతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఇక్కడి పరిస్థితిని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరిస్తామని చెబుతూనే కాలయాపన చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. డివిజన్ కేంద్రంలోని 16వ వార్డు ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా బురదమయం. ఈ ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీ మొత్తం జలమయమైపోయింది. పల్లపు ప్రాంతంలో ఉన్న వైపుగా ఇండ్లలో వర్షం వరద నీరు నిలిచిపోయింది. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగ్గా లేకపోవడంతో రోడ్లపైనే వరదనీరు నిలిచిపోయి, జనావాసాలకు పరిసరాల్లో మురుగుతో నిండియున్నది. గత 20 రోజులుగా కాలనీ ప్రజలు, వద్ధులు, పిల్లలు ఆ నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. 20 రోజులుగా కదలకుండా నీరు నిలిచిపోవడంతో పాకురుపట్టి మురుగు కూపంలా మారింది. ఆమురుగులోనే రాకపోకలు సాగించేందుకు స్థానికులు అష్టకష్టాలు పడుతున్నారు. ఆమురుగులో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని వాపోతున్నారు. దుర్గంధం, దోమకాటుతో జ్వరాలు ఇతర రోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పాములు, విష కీటకాలు తిరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పంచాయితీఅధికారులు వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

ఇండ్లలో ఉండలేకపోతున్నాం : పాదల స్వరూప, స్థానికురాలు



20 రోజుల నుంచి మురుగునీరు రోడ్లపై నిలువ ఉండటంతో ఇండ్లలో ఉండలేకపోతున్నాం దుర్గంధం వల్ల అన్నం కూడా తినలేక పోతున్నాం. మురుగులో రాకపోకల వల్ల శరీరంపై దద్దుర్లు వస్తున్నాయి. రాత్రి వేళలో పాములు, విషపురుగులు వస్తున్నాయి.

రోడ్లపై మురుగును తొలగించాలి : వెంకటమ్మ,



మురుగనీరు వల్ల కాలనీ ప్రజలు అవస్థలు పడుతున్నాం. నిలువ ఉన్న మురుగు వెంటనే తొలగించాలి. ఆతరువాత మురికికాలువలు నాణ్యతతో నిర్మించాలి. ఈ మధ్య నిర్మించిన మురుగు కాలువ నెలలోపే కుంగింది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

అధికారులు మా సమస్యను వెంటనే పరిష్కరించాలి : మాతంగి వెంకటయ్య, స్థానికుడు



మురుగుతో జ్వరాల బారిన పడాల్సి వస్తుంది. 20 రోజులుగా నుంచి మురుగునీరు అలాగే ఉంటుంది. మురుగులో రాకపోకలు సాగించాలంటే ఇబ్బంది కరంగా ఉంది. దోమలు పెరిగిపోయాయి. దీంతో జ్వరాలు వ్యాపిస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.

త్వరలోనే సమస్య పరిష్కారమవుతుంది : సీహెచ్.లింగయ్య, పంచాయితీ కార్యదర్శి



ఈ వారంలోపే సమస్య పరిష్కారం అవుతుంది. ఇటీవలే ఉన్నతాధికారులు పరిస్థితిని పరిశీలించారు. జిల్లా పంచాయితీ అధికారుల ఆదేశానుసారం గ్రామ పంచాయితీ తీర్మానం చేశాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. త్వరలోనే పనులు ప్రారంభించి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం.

ముగిసిన ఐఎఫ్‌డబ్ల్యూజే సమావేశాలు

దేశవ్యాప్త జర్నలిస్టుల సమస్యలపై చర్చ

నవతెలంగాణ-ధర్మసాగర్

మథుర-ఉత్తరప్రదేశ్‌లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 77వ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసాయి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర (బృందావన్)లో మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు సోమవారం ముగిసాయి. చివరి రోజు మొదటి సెషన్స్ లో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండవ సెషన్ లో హిమాచలప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ నాయకులు పాల్గొని దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపారు. ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ ధులియా,కాన్ఫడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్,ప్రధాన కార్యదర్శి బలరాం యాదవ్,కార్యదర్శి పులిపలుపుల ఆనందం,మహిళా కార్యదర్శి శాంతకుమారి, నమ్రత భోరా, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధి వర్గం గవర్నర్ కు, మంత్రికి శాలువ కప్పి టీడబ్ల్యూజే ఎఫ్ మెమెంటోను బహుకరించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శులు కర్రా అనిల్ రెడ్డి, వివేకానంద,రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కంతేటి రమాదేవి, దయాకర్, మాజీ సభ్యులు కుడితాడు బాపురావు, హన్మకొండ జిల్లా కార్యదర్శి గోపాల్, రమేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకుపోవాలి





- విద్యతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలి
- అరుణోదయ జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ రుక్మాధర్ రెడ్డి
- ఆటపాటలతో ఘనంగా కాలేజ్ ఫెస్ట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు లక్ష్యం వైపు ఎక్కు పెట్టిన బాణంలా దూసుకుపోవాలని అరుణోదయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రుక్మాధర్ రెడ్డి అన్నారు. మంగళవారం భీమారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అరుణోదయ జూనియర్ కళాశాల ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రుక్మాధర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ 470 మార్కులకు గాను 468 మార్కులతో ఫస్ట్ ర్యాంకు సాధించిన గుగులోత్,జస్వంత్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని మొదటి సంవత్సరం విద్యార్థులు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలలో పాల్గొని మానసికంగా శారీరికంగా దఢ నిశ్చయంతో ఉండాలని వివరించారు. అదేవిధంగా రాబోయే సంవత్సరంలో కార్పోరేట్ విద్యాసంస్థల కి దీటుగా కొత్త గా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లక్ష్యంగా సపరేట్ బ్రాంచ్ ని ఏర్పాటుచేసి మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఎంసెట్ జె డబ్ల్యూ ఈ మెయిన్స్ ర్యాంకులే లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ బందాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ గోపాల్ ,అరుణోదయ జూనియర్ కళాశాల డైరెక్టర్స్ సురేందర్ రెడ్డి , విజయ్ కుమార్ , రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్టెప్ ఆధ్వర్యంలో మూడురోజులు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-శాయంపేట

స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యు కేటర్స్, పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 6 వరకు మూడు రోజులపాటు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ శిక్షణా తగతులను నిర్వహిస్తున్నామని వరంగల్ విభాగం స్టెప్ సమన్వయకర్త కందకట్ల గోపాల్ మంగళవారం తెలిపారు. విద్యార్థుల లో ఉన్న మానసిక ప్రవర్తనా లోపాలను సరిచేసి, వారిలో ఆత్మ విశ్వాసం నింపితద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావాలని, అందుకోసమే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలం నెక్కళ్లు గ్రామంలో ఉన్న ధ్యాన మందిరంలో 3 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఇందులో పాల్గొనే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం ఏర్పాటు చేస్తామని, మెటీరియల్, సర్టిఫికెట్ జారీచేస్తామన్నారు.

మూడు రోజులకు సరిపడే దుస్తులు, బెడ్‌షీట్స్ వెంట తెచ్చుకోవాలని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా రావచ్చని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు, విద్యార్థులు 9392213311 మొబైల్ నంబర్ కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని గోపాల్ తెలిపారు.

ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-పరకాల



తెలంగాణ ఆడపడుచుల ప్రతీకగా బతుకమ్మ పండుగను ఎంతో అత్యంత వైభవ పూర్వకంగా మహిళలు ఆడేదుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఆనవాతిగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం తొలి ఎంగిలి బతుకమ్మ ప్రారంభం కావడంతో ఆడపడుచులకు అత్యంత ఇష్టమైన పండుగ సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలు నిర్వహించే విధంగా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం పట్టణంలోని పశువులసంత మైదానంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లను చేశారు.

ఆడప డుచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా పోలీస్ సిబ్బం దిచే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు వైద్య సిబ్బందితోపాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేస్తూ నిరంతర విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పడినట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహ తెలిపారు .

ఉపాధి పనుల గుర్తింపుకు గ్రామసభలు

నవతెలంగాణ-ఆత్మకూరు

బుధవారం నుండి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వివరణలు తెలియజేయడానికి గ్రామసభలు ఉపాధి హామీ కూలీలతో నిర్వహించడం జరుగుతుంది. గ్రామపంచాయతీ వారిగా 2025,- 26 సంవత్సరమునకు గాను ఉపాధి హామీ పథకం మునకు సంబంధించిన పనుల గుర్తింపును గ్రామపంచాయతీ వారిగా నిర్ణీత తేదీలు జారీ చేయబడినవి. అట్టి తేదీలలో మొదటి సభ బుధవారం నుండి నిర్వహించి నవంబర్ 11 వ తేదీన చివరి రెండవ గ్రామసభ నిర్వహించి ఉపాధి హామీపనుల జాబితాను తయారు చేయవలసి ఉంటుంది. గ్రామసభల పర్యవేక్షణకు గాను ఎంపీడీవో ఏపీవో , ఈసీ ముగ్గురు అధికారులు క్లస్టర్ వారిగా పర్యవేక్షణ నిర్వహిస్తారు.

సంబంధిత గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించబడుతుంది అని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు





నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం, పెద్దకొడపాక గ్రామాలలోని సన్రైస్, శ్రీ వేద పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు కోలాటం ఆడుతూ బతుకమ్మ పాటలు పాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగ బతుకమ్మ పర్వదినం నిలుస్తుందని పాఠశాలల కరస్పాండెంట్లు పెంట తిరుపతి, విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, విద్యారాణి, సోని, రచన, వేద, ప్రియాంక, కీర్తిరెడ్డి, సల్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

నవోదయ హైస్కూల్లో.....

శాయంపేట గ్రామంలోని నవోదయ హైస్కూల్లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు తిరొక్క పూలతో బతుకమ్మలను తయారుచేసి, పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో, కోలాటాలతో ఆడుతూ బతుకమ్మ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, ప్రిన్సిపాల్ మామిడి పద్మ, ఉపాధ్యాయులు శివకు మార్, రాజేందర్, సందీప్, వెంకట్, స్వాతి, నాగలత, ప్రసూన, జయ, మాధవి, మౌనిక, సంధ్య, సౌమ్య, విద్య, జోష్న, విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వివిధ పాఠశాలల్లో బాలికలు బతుకమ్మ పాటతో ఆడి పాడారు. మండల కేంద్రం వేలేరులోని జెడ్‌పిహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జి.రాజన్న, బి లీలాబాయి ఆధ్వర్యంలో చిన్నారులు బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరకాల : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2 నుండి బతుకమ్మ ,దసరా సెలవులను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు బుధవారం నుండి 12 రోజులు సెలవులు ప్రకటించడంతో ముందస్తుగా మంగళవారం ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా ఏర్పాటు చేసి ఆటపాటలతో అలరించారు. ఎస్ఆర్ పాఠశాలలో పట్టణంలోని ఎస్సార్ హెచ్‌ఎం విజయశ్రీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ శ్రీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. ఈ బతుకమ్మ సంబరాల్లో ఉపాధ్యాయులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రతన్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ బాలసముద్రంలోని రామానుజన్ గురుకుల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని ఆడి పాడి భక్తి పరవశంలో మునిగితేలారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలనే దేవతగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలో ఉంది అన్నారు. పువ్వుల్లో గౌరమ్మను ప్రతిష్టించి 9రోజులపాటు ఆడిపాడి చివరి రోజున పెద్ద బతుకమ్మగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, శ్రీలత, కొమురయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో బతుకమ్మ ఉత్సవాలు

హసన్‌పర్తి : హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హారిక రెడ్డి తెలిపారు.అనంతరం మహిళా ఉపాధ్యాయినీలు,విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో,దాండియా నత్యాలతో సందడిగా జరుపుకున్నారు.అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హారిక రెడ్డి,అకాడమిక్ ఇంచార్జి వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, అన్వేష్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్‌కుమార్, ఇంద్రాణి, రాహుల్ రాజ్, రాజ్ కుమార్, రూపా దేవి,శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి,ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, నవీన్, సాయి కళ్యాణ్,రజిత, శ్రీనివాస్, హర్షవర్ధ న్, సంధ్య, సౌమ్య, అఖిల,స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సా పాఠశాలలో...

ఆత్మకూరు : వివిధ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని మింటాయి. కాగా మంగళవారం మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా ఆటలు, పాటలు, కోలాటాలు వేసి బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాయ్, వైస్ ప్రిన్సిపాల్ రోసమీ, కరస్పాండెంట్ లిస్ మేరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐనవోలు : బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఒంటిమామిడిపల్లి లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ముందుగానే పూల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రతాప్‌రత్నకుమార్, అమ్మ కమిటీ అధ్యక్షురాలు సకీనాబీ, ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీనివాస్, ఆరోగ్యమ్మ, ఉషా శ్రీ, లలిత, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, మంజుల, రోజమ్మ, రాజానంద్, స్వప్న, హాజ్‌మత, యమున, రోజారాణి, విజయకుమారి, భారతి, దినేష్,ప్రవళిక, విద్యా కమిటీ బాధ్యులు గోనె రాజు, గూడ రాజు,తాటికాయల ఆనందం పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖపై ట్రోల్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పద్మశాలి సంఘం జాతీయ నాయకుడు పంతకాని శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండసురేఖ పై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని మహదేవ్‌పూర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో పద్మశాలి సంఘం జాతీయ నాయకుడు పంతకా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న కొండ సురేఖ మెదక్ పర్యటనకు వెళ్లిన సందర్భంలో మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు చేనేత కార్మికుల సమస్యలను తెలియజేస్తూ నూలుతో నేసిన దండను మంత్రి కొండా సురేఖ మెడలో వేసి చేనేత కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా బీఆర్ఎస్ కు చెందిన సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారు గతంలో కూడా మంత్రి సీతక్క పై అదేవిధంగా హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కూడా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో అసభ్యంగా ట్రోల్ చేశారు. ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలపై సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా ట్రోలింగ్ చేస్తే సహించేది లేదన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం జాతీయ నాయకుడు పంతకాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

జీసీసీ మేనేజర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన జిసిసి మేనేజర్ హరిలాల్ పదవి విరమణ సందర్భంగా పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పదని 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉద్యోగులు అంచెలంచెలుగా ఎదిగి జీసీసీ మేనేజర్ స్థాయికి ఎదిగి పలువురి మన్నన్ని పొందాడు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఉద్యోగస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

నేడు మంత్రిచే మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బుధవారం(నేడు) ఉదయం 8 గంటలకు వమహదేవపూర్ మండలంలో "మహిళా శక్తి క్యాంటీన్" ను రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని ఐకెపి ఎపిఒ రవికుమార్ తెలిపారు.

పీహెచ్‌సీలో రక్తదాన దినోత్సవం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం- 2024 పురస్కరించుకొని మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం నందు డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో మంగళవారం వైద్య సిబ్బంది, ప్రజలు జాతీయ స్వచ్ఛంద రక్త దినోత్సవం 2024న నా రక్తాన్ని క్రమం తప్పకుండా దానం చేస్తానని భారత దేశంలో రక్తం యొక్క విపరీతమైన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, సహద్యోగులు ప్రజలకు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్త దానం అవశ్యకత గురించి అవగాహనా కల్పిస్తామని, ఎవరైనా రక్తం అవసమైనప్పుడు కుల మత వివక్ష తావు లేకుండా నాసొంత ఖర్చు లతో రక్త దానం చేస్తానని , రక్తం కొరత వల్ల ఎలాంటి ప్రాణ పాయం జరుగకుండా అలుపెరుగని ప్రయత్నం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మంగళవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్ లో సాంకేతిక లోపంతో బాయిలర్ ట్యూబ్ లు లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. సాంకేతిక లోపాన్ని సరి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

జనగామ

గబ్బెట ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-జనగామ

రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే బతుకమ్మను వివిధ రకరకాల పూలతో అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునంద, ఉపాధ్యాయులు ఉమాదేవి, సునీత, తామసమ్మ, అంగన్వాడి టీచర్ అంజమ్మ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, విద్యార్థుల తల్లిదండ్రులు, 4వ తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పివిఆర్ ఉన్నత పాఠశాలలో

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని వనపర్తి గ్రామ సమీపంలో మంగళవారం విద్యార్థులచే ప్రీ బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను వివరించారు . పండుగలను గౌరవిస్తూ ఉత్సాహంగా జరుపుకోవాలని తెలియజేస్తూ ఈరోజు బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ బతుకమ్మ అనగా మాకు బతుకుని ఇవ్వమ్మా అంటూ బతుకమ్మ తల్లిని ఆరాధిస్తూ రంగురంగుల పూలు గునుగు, గుమ్మడి, తంగేడు, బంతి, చామంతి, రుద్రాక్ష, మొదలగు రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి గౌరమ్మను ప్రతిష్టించి తెలంగాణ జానపద బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ ఈ తొమ్మిది రోజులు ఈ పండుగను జరుపుకుంటారని తెలియజేశారు దసరా పండుగ అనగా 10 వ రోజు జరుపుకునే దుష్ట శిక్షణ శిష్టరక్షణ లో భాగంగా రావణుని సంహరించి విజయం సాధించినందుకు గుర్తుగా విజయదశమి జరుపుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సెయింట్ పాల్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు, ఉపాధ్యాయునీలు కలిసి తీరక్క పూలతో బతుకమ్మను పేర్చారు. అనంతరం బతుకమ్మలను ఒక వద్దకు చేర్చి బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు జోసెఫ్ పాల్గొని విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అరబిందో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు...

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని అరబిందో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ప్రకతి పండుగ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మను విద్యార్థులు ఒకే చోట పెట్టి ఆటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, లక్ష్మణ్, సిద్ధి రాజేశ్వర్, పద్మావతి, శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు...

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని బిషపు తుమ్మబాల హైస్కూల్, వాణి హై స్కూల్, రామకష్ణ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ప్రకతి పండుగ అని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మను విద్యార్థులు ఒకే చోట పెట్టి ఆటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి..

నవతెలంగాణ-చిట్యాల



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జన్నె మొగిలి పాల్గొని మాట్లాడుతూ మండలంలో అత్యధిక బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనపై విశ్వాసం పెరిగిందన్నారు. ప్రతి ఒక్క భారతీయుడు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు బీజేపీకి అండగా నిలవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాలు గెలుపొందాలని అందులో భాగంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్ యువమోర్చా మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్, ఎస్టీ మోర్చ జిల్లా కార్యదర్శి కెంసరపు ప్రభాకర్, శక్తి కేంద్రా ఇన్‌ఛార్జ్‌లు చింతల రాజేందర్ చెన్నవేణి సంపత్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

పూల జాతరకు వేళాయె.. నేడే ఎంగిలిపూల బతుకమ్మ..





10న సద్దుల బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-మల్హర్ రావు.

ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పూల పండుగ బతుకమ్మ ఆడబిడ్డలకు ఎంతో ఇష్టం,.. మహిళలు అత్తింటి నుంచి పుట్టింటికి చేరుకుంటారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజిస్తారు. నేటి నుంచి 10వ తేదీ వరకు సందడి వాతావరణం నెలకొననుంది. వీధులన్నీ పాటలతో హోరెత్తనున్నాయి. పూలు, దుస్తుల కొను గోళ్లతో మార్కెట్లు, వస్త్ర దుకాణాలు కళకళ వాడనున్నాయి.

ఒక్కో రోజు ఒక్కో పేరుతో..

తొలిరోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ముందురోజు కోసిన పూలను నీళ్లలో వేసి, మరునాడు ఆలంకరణకు వాడటం వల్ల ఇలా పిలుస్తారు. రెండో రోజు అటుకుల, మూడో రోజు ముద్దపప్పు, నాలుగో రోజు నానబియ్యం. అయిదో రోజు అట్లు, ఆరో రోజు అలిగిన బతుకమ్మ అంటారు. ఆరో రోజు అమ్మవారు బిలకలో ఉంటుందని నమ్మి, బతుకమ్మ ఆడరు. ఏడోరోజు వేపకాయల, ఎనిమిదో రోజు వెన్నముద్దల, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ అంటారు. చివరి రోజు ఆడబిడ్డలు అడిపాడి, పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా.. మళ్లొచ్చే ఏడాది తిరిగి రావమ్మా, అని వీడ్కోలు పలుకుతారు. నీళ్లలో నిమజ్జనం చేశాక.. వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు..

పాటలు పాడేవారు లేరు.. సమ్మక్క గృహిణి..

అప్పట్లో బతుకమ్మ పాటలు పాడేందుకు చాలామంది ముందుకు వచ్చేవారు. మగవాళ్లు గునుగు, తంగేడు, ఇతర పూలు తెచ్చేవారు. ఇప్పుడు ఎవరో పాడిన పాటలు పెట్టి, కోలాటం ఆడటం, చప్పట్లు కొట్టడం తప్ప పాటలు పాడే వారు లేరు. తెలంగాణ వచ్చినాక బతుకమ్మకు పేరొచ్చినా, నాటి పాటలు, సంస్కృతిని మరిచిపోతుండటం బాధగా ఉంది.

ఇంటి దేవతగా కొలుస్తాం: స్వప్న గృహిణి...

తెలంగాణ పండుగ బతుకమ్మ, బొడ్డెమ్మ, మొదలు సద్దుల బతుకమ్మ వరకు రోజుకో ప్రత్యేకత ఉంది. బతుకమ్మను ఇంటి దేవతగా కొలుస్తాం. నా చిన్నప్పటి నుంచి మా ఇంట్లో అమ్మమ్మ. అమ్మ అక్కలతో కలిసి బతుకమ్మను అలరించడం అందులో నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉంటుంది. పోటాపోటీగా బతుకమ్మను పేరుస్తాం. ఈపండుగ మనకు నైతిక విలువలు కూడా అలవాటు చేస్తుంది.

బతుకమ్మ పాటల్లో కష్ట సుఖాలు..
రవళి, ఇంజనీరింగ్ విద్యార్థిని

ప్రేమ, స్నేహం, బంధుత్వం, అప్యాయతలు, భక్తి వుంటుంది. రకరకాల పువ్వులు రంగు రంగులలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కు వగా పూస్తాయి, బంతి, చామంతి, పూలకు కూడా ఇదే సమయం. ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ పండుగను జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ తెలంగాణలో సౌందర్యం, ఆత్మగౌరవం పెంపొందిస్తుంది.

పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు..



















టేకుమట్ల:

టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వెలిశాల పాఠశాల సముదాయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పిల్లలందరూ తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో చాలా ఉత్సాహంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాల:

చిట్యాల ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానో ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అచార వ్యవహారాలకు ప్రతీక ఈ బతుకమ్మ సంబరాలు అని అన్నారు. ప్రపంచంలో పూలనే దైవంగా కొలిచే మహోన్నతమైన పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమారెడ్డి, సరళాదేవి సుజాత, విజయలక్ష్మి కల్పన బుజ్జమ్మ, లలిత, రాజమౌళి, బుర్ర సదయ్య, రామనారాయణ, ఉస్మాన్‌అలీ, గడ్డం శంకర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్. నరసయ్య మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజించే సంస్కృతి దేవతలుగా పూజించేటువంటి విలక్షణమైన సంస్కృతి తెలంగాణ సాంప్రదాయాన్ని కళాశాల విద్యార్థుల విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ధరించి బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అబ్దుల్, సీహెచ్.ప్రసాద్ సమ్మయ్య, సదాశివ్, రమేష్, సంధ్య, శ్వేతచ రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత అధ్యక్షతన పాఠశాల ఆవరణంలో నిర్వమించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్‌బాబు, రాజి రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, పి.కళ్యాణి, సరావతు సుల్తానాలి, ఉపాధ్యాయినీఉపాధ్యాయులు,మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొని ముందస్తు బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

ఎంజీఎం హైస్కూల్‌లో..

గణపురం:

మండలంలోని చెల్పూర్ఎంజీఎం హైస్కూల్‌లో మంగళవారం ముందస్తుగా బతకమ్మ పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో ఉపాధ్యాయినిలు విద్యార్థులతో మమేకమై బతుకమ్మ చరిత్రను, ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహం కేరింతలతో, కోలాహలం చేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఎస్ఎస్‌వీఎం స్కూల్‌లో..

మహదేవ్‌పూర్:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం ఎస్ఎస్ వీఎం స్కూల్‌లో అంబటి పెల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్టూడెంట్స్ పలు రకాల పువ్వులు తీసుకొని వచ్చి పాఠశాలలో బతుకమ్మను పేర్చారు. టీచర్స్ వారికి సహాయం చేసి బతుకమ్మ పేర్చే విధానాన్ని నేర్పించారు. స్టూడెంట్స్ తో కలిసి టీచర్లు బతుకమ్మ పాటలు పాడుతూ ఆట ఆడారు. పండుగలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలని కరెస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. అంబటి పెల్లి పాఠశాలలో ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం భజనలాల్, యూపీఎస్ హెచ్‌ఎం చల్ల మొండయ్య, ఉపాధ్యాయులు హెచ్‌ఎం శ్రీలత, టీచర్లు స్టూడెంట్స్ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ రావు:

తెలంగాణ సాంస్కృతికి,సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ వాల శశిధర్ రావు, దేవి విద్యోదయా విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ కె.రాజులు అన్నారు.ముందస్తుగా ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్, కొయ్యూర్ గ్రామంలోని దేవి విద్యోదయా విద్యాలయం పాఠశాలలో టీచర్లు, విద్యార్థినిల ఆధ్వర్యంలో తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి నత్యాలు చేస్తూ అంగరవైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్ వ్యాలీ ఉన్నత పాఠశాలలో..

భూపాలపల్లి టౌన్:

ప్రపంచంలో కెల్లా ప్రకృతిని పూలను ఆరాధించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని సన్ వ్యాలీ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మైనాల సురేష్, ప్రిన్సిపల్ మీనం సురేష్‌లు అన్నారు. మంగళవారం పుల్లూరి రామయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో ఉపాధ్యాయినిలు విద్యార్థులతో మమేకమై ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర కళాశాలలో..

భూపాలపల్లి టౌన్:

సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఎలుగూరి హరికృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కరెస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ హరికష్ణ అధ్యక్షతన ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరికష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు రంగురంగుల పూలతో బతకమ్మను పేర్చి అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను జరుపుకుంటారని తెలిపారు. అనుబంధాలను కలుపుతూ సాంప్రదాయాలను పెంపొందించే పండుగ బతుకమ్మని, విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరు బతుకమ్మను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, నరేష్, ప్రవీణ్, రాజశేఖర్, రాజు, రవీందర్, భూపాల్ రెడ్డి మమత, అనూష, స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొబెల్ హైస్కూల్‌లో

గణపురం:

గణపురం మండల కేంద్రంలోని ప్రో బెల్ మోడల్ హైస్కూల్‌లో ప్రీ సెలబ్రేషన్స్ బతుకమ్మ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు కోలాటాలు ఆటపాటలతో బతుకమ్మ పాటలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేటట్లు ఆడారు. విద్యార్థులు అతిపెద్ద బతుకమ్మలతో పాఠశాల ఆవరణలో ఉంచి పూల జాతరల తలపించేటట్లు బతుకమ్మలను పేర్చి వివిధ డిజైన్లలో వివిధ ఆకారాల్లో బతుకమ్మను తయారుచేసి కోలాటాలు బతుకమ్మ పాటలు పాడుతూ టీచర్లను, పేరెంట్స్ ఆటలు ఆడుతూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ కరస్పాండెంట్, శివశంకర్, డైరెక్టర్ ఎల్.యాదగిరి జగన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ పాఠశాలలో..

గణపురం:

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులతో బతుకమ్మలను తయారు చేయించి. ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థినీలు ఉపాధ్యాయులు కలిసి ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

మొగిలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కెంచ మొగిలి సతీమణి కెంచ రాజమణి ఇటీవలే మృతి చెందగా ముఖ్య మంత్రి సలహాదారులు వేంనరేందర్ రెడ్డివారి ఇంటికి వెళ్లి చిత్రపటం వద్ద పూలమాల వేసి కుటుంబ సభ్యులనుఓదార్చుఆరు. ఆయన వెంట వద్ది రాజు కిషన్, పీసీసీ సభ్యులు గుగులోతు దస్రునాయక్, గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, కదిరె సురేందర్,ో కేసముద్రం టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, గంధసిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రామ తార పార్థీవదేహానికి నివాళులు

నవతెలంగాణ - ఇనుగుర్తి



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డీసీసీ ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు గుజ్జునూరు బాబురావు భార్య రామతార సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్‌లు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలను ఆనందోత్సహాలతో జరుపుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. గ్రామంలోని ధోబి ఘాట్ సమీపంలో ఏడాది బతుకమ్మ వేడుకలు జరపనున్నట్లు గ్రామ పెద్దలు నిర్ణయించారు. పంచాయతీ కార్యదర్శి కోలా ప్రభుతో కలిసి కాంగ్రెస్ నాయకులు ధోబి ఘాట్ పరిసరాలను శుభ్రం చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు దీకొండ రాధిక సంపత్‌కుమార్, పబ్బాల రాము, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము ప్రభాకర్, కొమ్ము సోమన్న, కొమ్ము మల్లేష్, గ్రామ సామాజిక నాయకులు ఎద్దు మల్లేష్, గ్రామపంచాయతీ సిబ్బంది కొమ్ము గుంశవలి తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) గత 40 సంవత్సరాలుగా కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న ఐఎఫ్‌టీయూ అక్టోబర్ 20వ తేదీన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) లో విలీనం కానుందని ఐఎఫ్‌టీయూమహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపెల్లి రవి, బిళ్ళ కంటి సూర్యులు అన్నారు. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లో మంగళవారం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు కార్మిక వర్గ హక్కుల కోసం విలీనం అవుతున్న టీయూసీఐ సంఘాన్ని బలోపేతం చేయడానికి కార్మిక వర్గం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య తోపాటు పైండ్ల యాకయ్య, రాజు, రామదాసు, పవన్, శివ, నరేష్, కళ్యాణ్,అశోక్, అంజి, సతీష్, నగేషలు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - మరిపెడ

మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పీడీఎస్ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పీడీఎస్‌యూ 50 వసంతాల సభను విజయవంతం చేయాలని, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జార్జిరెడ్డి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు శ్రావ్య, రమ్య స్రవంతి, రవళి, సౌమ్య, నిర్మల, ప్రణవి, నవీన్, అరుణ్, వెంకట్, అరవింద్, శశి, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

మండల ఫోటోగ్రఫీ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-గార్ల:

మండల ఫోటో, వీడియోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటిని స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బల్లెం దుర్గా ప్రసాద్, కార్యదర్శిగా శ్రీరామ్, కోశాధికారిగా రావూరి ప్రశాంత్ లను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫోటోగ్రాఫర్ కు ఆర్థికసాయం

మండల సీనియర్ ఫోటో గ్రాఫర్ జంజిరాల భాస్కర్ సతీమణి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన ఫోటోగ్రాఫర్లు భాస్కర్‌కు మనోధైర్యం అందించి ఆస్పత్రి ఖర్చు ల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో అక్కినపల్లి సతీష్, భాసిపంగు ప్రశాంత్, కె.శ్రీనివాస్ రెడ్డి, ఎ. విజయ్, ఎ.నాగబాబు, వీరు, రాజు, రమేష్, ఏజస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం



నవతెలంగాణ-గార్ల:

మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ఆయా పాఠశాల స్థాయిలలో నిర్వహించిన క్రీడలు ఎంతోగానో దోహదం చేస్తాయని మండల ఎం ఈ వో మంకిడి వీరభద్రం, ఎస్సై జీనత్ కుమార్ లు అన్నారు. మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలలో మూడు రోజుల నుండి జరుగుతున్న మండల స్థాయి పాఠశాల క్రీడలలో గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటముల ను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటు కోవాలని చెప్పారు. ఈ క్రీడలను స్ఫూర్తి గా తీసుకుని లోపాలను సరిచూసుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కబడ్డీ లో బాలుర విభాగంలో నిర్మల స్కూల్ ప్రథమ స్థానం, పెద్ద కిష్టాపురం ద్వితీయ స్థానం, ఖోఖో పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమం లో సొసైటీ చైర్మన్ వద్లమూడి దుర్గా ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్, జి.లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు ఎం.శివ, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రామచంద్రు, జి.భాస్కర్, నిర్మల స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జేన్సి, కరస్పాండెంట్ మెర్సీ, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల పీఈటీలు ఉన్నారు.

కారు ద్విచక్ర వాహనం ఢీ.. ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-కొత్తగూడ

మండలం లోని పెగడపల్లి గ్రామానికి చెందిన మధు తన ఇద్దరు పిల్లలను నర్సంపేట హాస్టల్ నుండిసెలవులకు ఇంటికి ద్విచక్రవాహనంపై తీసుకుని వస్తుండగా చిలకమ్మ నగర్ సమీపంలో కారు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మధుకు కాలువిరగగా ఇద్దరు అమ్మాయిలకు గాయాలయ్యాయి.

జేవీవీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మహబూబాబాద్



జన విజ్ఞాన వేదికలో భాగస్వాములుగా చేరండని జేవీవీ జిల్లా అధ్యక్షులు కె. సాహితీ శ్రీనివాస్ కోరారు. మంగళవారం మహబూబాబాద్ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు చాలా ఉత్సాహంగా పెన్షనర్స్ భవన్‌లో చేపట్టడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కె.సాహితీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మైస నాగయ్య ప్రతాపని మంగపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్, దేశం కోసం సైన్స్ అను నినాదంతో పని చేస్తున్న జన విజ్ఞాన వేదికలో అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
రెండు పడక గదులు పంపిణీ చేయాలి
కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
వీడియో కాన్ఫరెన్స్‌లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి
హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి లిఅదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి లికలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని



ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశం లో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్-ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కష్ణవేణి, డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సిద్ధంగా ఉండాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ వానాకాలంలో ధాన్యం రావడానికి సమయం ఆసన్నం అయిందని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి (వానాకాలం) ఖరీఫ్ సీజన్ 24-25, సంవత్సరానికి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై లికలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి 64, సహకార శాఖ 153, గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ 11, ఇతరులు ఆరు, మొత్తం (234) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ సూచనల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు, గన్ని సంచులు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, టార్పాలిన్లు, రవాణా కు లారీలు, తదితర సౌకర్యాలకు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సన్న, దొడ్డు ధాన్యం కేంద్రాలు వేరు, వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలను సిద్ధంగా ఉంచుకొని వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిఎం సివిల్ సప్లై కష్ణవేణి, డి ఆర్ డి ఓ మదన్మోహన్ రాజు, మెప్మా, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు..















నవతెలంగాణ -మరిపెడ

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని పాఠశాల ప్రిన్సిపాల్స్ అరుణశ్రీ, మాధవి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని టిజీఎస్ డబ్ల్యూఆర్ (నర్సింహులపేట) పాఠశాల, మండలంలోని గిరిపురం కెజిబివి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను ఒకచోట పేర్చి పాఠశాలలో విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ చుట్టూతిరుగుతూ పాటలు ఆడారు. విద్యార్థులు మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మను .నిమజ్జనం చేశారు. బతుకమ్మ పాటలతో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో టీజీఎస్ డబ్ల్యూఆర్ పాశాల ఉపాధ్యాయినిలు గౌతమి, త్రివేణి, అనూష, భారతి, స్కూల్ కౌన్సిలర్లు, కెజిబివి పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ ఉన్నత పాఠశాల, గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్‌లో..

మున్సిపాలిటీ కేంద్రంలోని మరిపెడ ఉన్నత పాఠశాల, గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్లో ముందుస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మరిపెడ పాఠశాల హెచ్ఎం అనంతరావు, గ్లోబల్ కేరళ పాఠశాల హెచ్ఎం అనిల,, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, జనార్ధనాచారీ, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాశ్, శౌరీ, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదాబేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, అనిత, సుధా, మంజుశ్రీ, పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని వేడుకలు నిర్వహించారు.

బయ్యారం:

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ సంబరాలు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీ యూపీఎస్ రంగాపురం పాఠశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి బతకమ్మ ఆడుకుంటూ ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింగరావు, ఉపాధ్యాయులు గూగులోత్ రామారావు, వెంకటేశ్వర్లు, లింగయ్య, రాంబాబు, మంగీలాల్, రమేష్, లక్ష్మీనారాయణ, కుమారి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలలో మంగళవారం తెలంగాణ సాంప్రదాయ పండుగైన బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రకృతి లో లభించే తీరోక్క పువ్వులతో విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయురాళ్లు బతుకమ్మ లను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో బతుకమ్మ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంప్రదాయం ఎక్కడా లేదని అలాంటి సంప్రదాయం మన తెలంగాణలో ఉందని, తొమ్మిది రోజులపాటు పూలను బతుకమ్మలుగా పేర్చి ఆడబిడ్డ లందరు ఆనందోత్సాహాలతో జరుపుకునేటువంటి పండగ బతుకమ్మ పండగని అన్నారు. ఈసందర్భంగా పిల్లలందరూ బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నీత్యాలు చేస్తూ అందరిని అలరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, సదయ్య, లక్ష్మి కుమారి, భద్ర సింగ్, శ్రీవిద్య, నాగయ్య నిజాంమియా, శ్రీనివాస్, రాజేందర్, జ్యోతి సత్యనారాయణ, వెంకటయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల పూలతో బతుకమ్మలను అలంకరించారు." బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ అనేక ఆటపాటలు, నృత్యాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయుడు గనే యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు నీల, బానోతు పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలో రంగరంగుల పూలను తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి సంబరాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు పాష, కరుణాకర్, కవిత, బొమ్మ రాయితీ సాయిలు జీవన్ కుమార్, ఉపేందర్‌రావు, కేజీబీవీ ఎస్. సుమలత, పద్మావతి ప్రగతి పబ్లిక్ స్కూల్ హెచ్ఎం గొట్టిముక్కుల ఆదిరెడ్డిలే మాట్లాడుతూ విద్యార్థులు తెలంగాణ సంప్రదాయాలబద్ధంగా రంగురంగుల తీరొక్క పువ్వును తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేర్చి బతుకమ్మ సంబరాలను నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రాజు, ఇమామ్, యాదగిరి, నరసింహారెడ్డి, సంతోష్, బొజ్జ యుగంధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాగ్దేవి స్కూల్‌లో..

ఇనుగుర్తి:

పితృ అమావాస్య నుండి మొదలయ్యే బతుకమ్మ ఉత్సవాలను మండల కేంద్రంలోని వాగ్దేవి స్కూల్‌లో బాల బాలికలు వివిధ రకాల పూలను తీసుకువచ్చి పాఠశాలలో బతుకమ్మను పేర్చి అట్టహాస్యంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. . మంగళవారం నుండి పాఠశాలలు కళాశాలకు దసరా సెలవుల సందర్భంగా చివరి పని దినం కావడంతో విద్యాసంస్థలో అందరూ కలిసి జరుపుకున్న ఈ పండుగ సందర్భంగా బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రామస్తులు వీక్షించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య, శిరీష, సైనజ్, అప్సర, నవ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు

కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో మంగళవారం బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ యూనిఫామ్ తో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలకు వచ్చారు. బతుకమ్మలను మధ్య ఉంచి విద్యార్థులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని గొంతెత్తి ఒకరు పాడగా, మిగతావారు ఆ పాటను అనుసరించి వంత పాడారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా భగవంతుడిని పువ్వులతో పూజిస్తారని కాని పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో రోజుకు ఒక పేరుతో బతుకమ్మలను పేరుస్తారన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని వీధుల గుండా కోలాటాలు వేస్తూ బతుకమ్మలతో ర్యాలీ తీయడం ఎంతగానో ఆకట్టుకున్నది. చివరగా రావణాసురుని ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు